


సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్స్


Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక



విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749
7013007309



ప్రచురణ : కర్నూలు సంపుటి : 03 సంచిక : 56, పేజీలు : 08, వెల రూ. 4 రూ/ గురువారం 18 - 09 - 2025


## తితిదే ఆధ్వర్యంలో ఏపీ వ్యాప్తంగా

# 1000 ఆలయాల నిర్మాణం

### టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని తితిదే ధర్మకర్తల మండలిలో నిర్ణయించారు.

ఒక్కో అసెంబ్లీ స్థానంలో 6 ఆలయాల వరకు నిర్మిస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు

ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు.



తిరుమల: రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని తితిదే ధర్మకర్తల మండలిలో నిర్ణయించారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 6 ఆలయాల వరకు నిర్మిస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మిగతా 2లో

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్.. తమ్సా మహెూగ్రరూపంతో రెడ్ అలర్ట్



ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది.

అర్ధరాత్రి దాటాక నుంచి కురుస్తున్న కుంభవృష్టితో తమ్సా నది మహెూగ్రరూపంతో ప్రవహిస్తోంది.

దీంతో రెడ్ అలర్ట్ జారీ చేశారు.

ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. అర్ధరాత్రి దాటాక నుంచి కురుస్తున్న కుంభవృష్టితో తమ్సా నది మహెూగ్రరూపంతో మిగతా 2లో

## శ్రీమహావిష్ణువు

# విగ్రహానికి ఘోర అపచారం

### శ్రీ మహావిష్ణు విగ్రహమే.. బెదిరిస్తే భయపడేటోన్ని కాదు: భూమన

అలిపిరి వద్ద నిర్లక్ష్యంగా పడేశారని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణ

మద్యం బాటిళ్ల సమీపంలో విగ్రహం ఉందని ఆవేదన

టీటీడీ ఛైర్మన్, పాలకమండలి రాజీనామా చేయాలని డిమాండ్



తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతకు భంగం వాటిల్లేలా ఘోర అపచారం జరిగిందని మిగతా 2లో


## గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్స్ చెల్లించలేదు



- రూ. 9 వేల కోట్ల బకాయిలు ఉన్నాయన్న ఈటల రాజేందర్
- ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు చెల్లించాలన్న ఈటల
- తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్స్ బకాయిలు చెల్లించలేదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.

తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్స్ బకాయిలు చెల్లించలేదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే మిగతా 2లో

## కాంగ్రెస్ ఎంపీల ఓట్లు బీజేపీకి అమ్ముకున్న రేవంత్




- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఓట్లు బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి అమ్ముకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారు.
- కాంగ్రెస్ సీనియర్ జైరాం రమేష్ సుదర్శన్ రెడ్డికి 315 ఓట్లు పడ్డాయని ట్వీట్ చేశారు.

హైదరాబాద్ : ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఓట్లు బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి అమ్ముకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మిగతా 2లో

## కమాండ్ కంట్రోల్ సెంటర్తో

# అనుసంధానం చేయండి

ఏపీ

### ఎంపీడీవో పర్యవేక్షణలో గ్రామాల ఎస్ఈడీ డ్యాష్ బోర్డు

### ఎస్ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్ ల ఏర్పాటు

### సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి ప్రకటన చేశారు?

రాష్ట్రమంతటా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు , వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్ప గించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎస్ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే నిర్వహణ అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు.

రాత్రి పూట ఎల్ ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎస్ఈడీ డ్యాష్ బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు.

ఎల్ డీ తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కాగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించుకోవాలని సీఎం సూచించారు.

హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు.

రాష్ట్రంలో అన్ని ఎస్ఈడీ లైట్లను హైద రాబాద్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.




కొత్తగా ఎస్ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎల్ డీ తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించుకోవాలని సీఎం సూచించారు.

హైదరాబాద్: రాష్ట్రమంతటా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు , వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్ప గించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎస్ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే నిర్వహణ మిగతా 2లో

## ఖతార్‌పై దాడి గురించి నాకు ముందు చెప్పలేదు


ఈ దాడుల గురించి అమెరికాతో ముందుగానే పంచుకున్నామని నాడు టెల్అవీవ్ పేర్కొనగా..యూఎస్ కూడా దాన్ని అంగీకరించింది



హమాస్ నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇటీవల ఇజ్రాయెల్ దాడులతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈ దాడుల గురించి అమెరికాతో ముందుగానే పంచుకున్నామని మిగతా 2లో

## వేధించేందుకే అమెరికా టారిఫ్‌ల బూచి

తమతోపాటు పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో , జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై చైనా తీవ్రంగా స్పందించింది.



తమతోపాటు పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో , జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై మిగతా 2లో

## గాజాలో ఇజ్రాయెల్ మారణహెూమం.. ఐక్యరాజ్యసమితి నివేదిక

గాజాలో ఇజ్రాయెల్ మారణహెూమానికి పాల్పడిందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.



గాజాలో ఇజ్రాయెల్ మారణహెూమానికి పాల్పడిందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. ఇజ్రాయెల్‌లోని అగ్రనాయకులు కూడా ఈ దాడులను ప్రోత్సహించారని పేర్కొంది. మిగతా 2లో

## వైఎస్ వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం



- కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.
- సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది.
- రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. మిగతా 2లో

## స్వచ్ఛాంధ్రను

# ఉద్యమంగా చేపట్టాలి

### ఉన్నత విద్య కోసం వడ్డీలేని రుణాలు

### త్వరలోనే ఆడబిడ్డ నిధి పథకం అమలు

### ఆర్టీసీ ఆధునికీకరణ.. అన్ని ఏసీ బస్సులే లక్ష్యం

రజకుల కోసం ఆధునిక సదుపాయాలు

ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఊరట కలిగించే ప్రకటన చేశారు

వడ్డీలేని విద్య రుణాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ రుణాలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పావలా వడ్డీ పథకంతో అనుసంధానిస్తామని చెప్పారు.

అన్ని వర్గాల విద్యార్థులకు ఇది అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు

స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు.

రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు

ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు.

అమరావతి: రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో మిగతా 2లో

దేవుడి దయతో అన్ని బస్సులు ఏసీ బస్సులుగా మారే రోజులు దూరంలో లేవన్నారు.త్వరలో శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలను అందించనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.



## వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం




- విజయవాడలో నిర్వహించ తలపెట్టిన 'విజయవాడ ఉత్సవ్' కార్యక్రమం టీడీపీ, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది.
- విజయవాడ ఉత్సవ్‌పై రగడ
- ఆలయ భూములపై టీడీపీ, వైసీపీ మాటల యుద్ధం
- పేర్ని నాని ఆరోపణలపై బుద్దా వెంకన్న ఫైర్

## ఖతార్‌పై దాడి గురించి నాకు ముందు చెప్పలేదు

నాడు టెల్అవీవ్ పేర్కొనగా..యూఎస్ కూడా దాన్ని అంగీకరించింది. ఈ విషయంలో తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట మార్చేశారు.ఖతార్‌పై దాడుల గురించి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తనకు ముందుగా చెప్పలేదన్నారు. సోమవారం (స్థానిక కాలమానం ప్రకారం) ఓవల్ కార్యాలయంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా నెతన్యాహు దాడుల గురించి ముందుగానే చెప్పారా అని ఒకరు ప్రశ్నించారు. దీనికి ట్రంప్ బదులిస్తూ.. 'లేదు, లేదు. వారు నాకు ఏమీ చెప్పలేదు' అని పేర్కొన్నారు. ఖతార్‌పై ఇజ్రాయెల్ మరోసారి దాడికి పాల్పడదని ఈసందర్భంగా ట్రంప్ పేర్కొన్నారు. దాడులకు సంబంధించి టెల్అవీవ్ తమకు ముందస్తు సమాచారం ఇచ్చిందని, దాన్ని ఖతార్‌కు కూడా తెలిపామని నాడు ట్రంప్, వైట్‌హౌస్ అధికారులు పేర్కొనడం గమనార్హం.అయితే, రాయిటర్స్ ప్రకారం.. ఇజ్రాయెల్ దాడులకు కొంతసేపటిముందు మాత్రమే ట్రంప్‌నకు తెలిపినట్లు ఆక్సియోస్ తన నివేదికలో వెల్లడించిందని తెలుస్తోంది. టెల్అవీవ్ క్షిపణులు గాల్లో ఉండగా దాని గురించి తమకు సమాచారం వచ్చిందని, ప్రతిస్పందించడానికి కూడా సమయం లేదని యూఎస్ అధికారులు పేర్కొన్నారు. ఈ నివేదిక నేపథ్యంలో నెతన్యాహు కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. అందులో 'దాడులపై వైట్‌హౌస్ వివరణ సరైనదే. హమాస్ నాయకులే లక్ష్యంగా దోహాలో జరిగిన దాడులు పూర్తిగా ఇజ్రాయెల్ సొంత ఆపరేషన్. దీన్ని మేమే ప్రారంభించి అమలు కూడా చేశాం. పూర్తి బాధ్యత మాదే' అని రాసుకొచ్చింది. కాగా, దాడులు మొదలైన తర్వాతే తమకు యూఎస్ నుంచి సమాచారం వచ్చిందని ఖతార్ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే.కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు ఇటీవల దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. ఈ దాడులకు సంబంధించి నెతన్యాహును ట్రంప్ హెచ్చరించారు. ఖతార్ తమకు చాలా ముఖ్యమైన మిత్ర దేశమని.. దానిపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు ఇజ్రాయెల్ ఆచితూచి వ్యవహరించాలన్నారు.

## వేధించేందుకే అమెరికా టారిఫ్‌ల బూచి

చైనా తీవ్రంగా స్పందించింది.కేవలం ఏకపక్షంగా వేధించేందుకు ఆర్థిక బలప్రదర్శనకు ఇటువంటి చర్యలు చేపడుతోందని ఆరోపించింది. వాషింగ్టన్ చెప్పినట్లు చేస్తే మాత్రం తాము ప్రతిచర్యలు చేపడతామని తీవ్రంగా హెచ్చరించింది. ఓ పక్క స్పెయిన్ మాడ్రిడ్‌లో సోమవారం నుంచి ఇరు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు మొదలైన వేళ చైనా నుంచి ఈ ప్రతి స్పందన రావడం గమనార్హం.రోజు వారీ సాధారణ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా చైనా విదేశాంగశాఖ ప్రతినిధి లిన్ జిన్ మాట్లాడుతూ ప్రపంచంలోని ఇతర దేశాల వలే రష్యా తో కూడా తమకు సాధారణ సంబంధాలున్నాయన్నారు. ఇది అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా అనుగుణంగానే ఉన్నట్లు పేర్కొన్నారు." అమెరికా చర్యలు ఏకపక్ష వేధింపులు.. ఆర్థిక బలప్రదర్శనకు నిదర్శనం. ఇవి తీవ్ర స్థాయిలో అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను దెబ్బతీస్తాయి. అంతేకాదు.. ప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక పంపిణీ వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుంది.భయపెట్టడం, ఒత్తిడి చేయడం వంటివి సమస్యలను పరిష్కరించలేవని ఎప్పుడో నిరూపితమైంది. ఉక్రెయిన్ విషయంలో చైనా విధానం ఎప్పుడూ ఒక్కటే. కేవలం చర్చలు, సంప్రదింపులతోనే ఆచరణయోగ్యమైన పరిష్కార మార్గం లభిస్తుంది" అని పేర్కొన్నారు.

### గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం.. ఐక్యరాజ్యసమితి నివేదిక

మొత్తం 72 పేజీల నివేదిక మంగళవారం విడుదలైంది. ఇజ్రాయెల్ 2023 అక్టోబర్ నుంచి 4 జాతి విధ్వంసకర దాడులకు పాల్పడిందని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి ఏర్పాటు చేసిన కమిషన్ నివేదిక వివరించింది.అక్టోబర్ 7 దాడులకు ముందు నుంచే ఇజ్రాయెల్ పాలస్తీనాలోకి సరకు రవాణాను అడ్డుకుందని నివేదిక తెలిపింది. హమాస్ దాడి తర్వాత రవాణా పూర్తిగా ఆగిపోవడంతో గాజావాసుల జీవనం దుర్భరంగా మారిందని వివరించింది. 'జీవనాధార అవసరాలను నిలిపివేయడాన్ని ఇజ్రాయెల్ ఆయుధంగా మలచుకుంది. ముఖ్యంగా నీరు, ఆహారం, విద్యుత్, ఇంధనం, మానవతా సాయం సహా ఇతర ముఖ్యమైన సామగ్రిని నిలిపివేసింది' అని ఐక్యరాజ్యసమితి కమిషన్ పేర్కొంది.ఇజ్రాయెల్ దాడుల కారణంగా పాలస్తీనా వాసులకు తీవ్రమైన శారీరక, మానసిక హాని జరిగిందని ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొంది. కొన్ని చర్యల ఫలితంగా ఆ ప్రాంతంలో జననాలు కూడా తగ్గిపోయాయని తెలిపింది. పౌరులు, జర్నలిస్టులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, మానవతా కార్యకర్తలపై దాడులకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు ఇచ్చింది. ఇళ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు, మత ప్రదేశాలు అనే తేడా లేకుండా దాడులు జరిగాయని తెలిపింది.

## గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్స్ చెల్లించలేదు

ఫీజు రీయింబర్స్‌మెంట్స్ చెల్లిస్తోందని ఆయన అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో రూ. 9 వేల కోట్ల ఫీజు రీయింబర్సుమెంట్స్ బకాయిలు ఉన్నట్లు తెలిపారు.విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆయన ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వంద శాతం రీయింబర్సుమెంట్స్ ఇస్తామని హామీ ఇచ్చి, పాత విధానంలో కూడా రీయింబర్సుమెంట్స్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు.తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యతలేని ప్రభుత్వాన్ని చూడలేదని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## కాంగ్రెస్ ఎంపీల ఓట్లు బీజేపీకి అమ్ముకున్న రేవంత్

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. కాంగ్రెస్ సీనియర్ జైరాం రమేష్ సుదర్శన్ రెడ్డికి 315 ఓట్లు పడ్డాయని ట్వీట్ చేశారు. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు మాత్రమే పడ్డాయి. మరి 15 ఓట్లు ఎటు వెళ్ళాయి. తెలంగాణ కాంగ్రెస్ ఎనిమిది మంది ఎంపీలు ఎన్డీఏ అభ్యర్థికి ఓట్లు వేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు అయ్యాక మేము బీజేపీ అభ్యర్థికి ఓట్లు వేశామని కాంగ్రెస్ ఎంపీలు నిర్మలా సీతారామన్ ను కలిశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ 8 మంది ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌ను కలిశారు. క్రాస్ అయిన 15 ఓట్లలో 8 మంది తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఓట్లు ఉన్నాయని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.తెలంగాణకు రేవంత్ రెడ్డి ద్రోహం చేశారు.

## వైఎస్ వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎనిమిది వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం. మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ధర్మాసనం ఆదేశించింది. సీబీఐ తదుపరి దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టు నిర్ణయం వెలువడే వరకు అన్ని బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా వేసింది సుప్రీంకోర్టు. నాడు వివేకానంద రెడ్డి హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కోర్టుకు సీబీఐ తెలిపింది. పిటిషనర్ ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని కోరుతున్నారని.. అందుకు కోర్టు తగిన ఆదేశాలిస్తే తాము దర్యాప్తు కొనసాగిస్తామని సీబీఐ పేర్కొంది. సీబీఐ అభిప్రాయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు.వైఎస్ వివేకా హత్య కేసులో తదుపరి విచారణకు సిద్ధమని సీబీఐ తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ముందు తమ వాదనలు వినిపించింది.

## వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

విజయవాడలో నిర్వహించ తలపెట్టిన 'విజయవాడ ఉత్సవ్' కార్యక్రమం టీడీపీ, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఉత్సవాల పేరుతో కూటమి ప్రభుత్వం విలువైన దేవాలయ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తోందని వైసీపీ ఆరోపిస్తుండగా, ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని టీడీపీ గట్టిగా బదులిస్తోంది.విజయవాడ గొల్లపూడిలోని గొడుగుపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన 39.99 ఎకరాల భూమిని లీజు పేరుతో శాశ్వతంగా కట్టబెట్టేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. పర్యాటక ప్రోత్సాహం, ఎగ్జిబిషన్ ముసుగులో ఈ భూములను కొట్టేయాలని చూస్తున్నారని, ఇందులో టీడీపీ నేతల ప్రమేయం కూడా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి అందిన ప్రతిపాదనల ప్రకారం, ఇందులో 5 ఎకరాలను గోల్ఫ్ ప్రాక్టీస్ రేంజ్‌కు, మిగిలిన 34.99 ఎకరాలను విజయవాడ ఉత్సవ్ కోసం శాశ్వత ఎగ్జిబిషన్ గ్రౌండ్‌గా కేటాయించబోతున్నారని ఆయన వివరించారు.వైసీపీ ఆరోపణలపై టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న తీవ్రంగా స్పందించారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. కేవలం ఉత్సవాలను అడ్డుకోవాలనే దురుద్దేశంతోనే దేవినేని అవినాశ్, వెల్లంపల్లి శ్రీనివాస్, పేర్ని నాని వంటి వారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

## సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్స్

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సచివాలయంలో పనిచేసే 50 మంది సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోషన్లను ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అయితే, 2023లో గత ప్రభుత్వం అనాలోచితంగా ఉత్తర్వులు ఇవ్వడం వల్ల రెండు సంవత్సరాల పాటు ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు వచ్చాయని ఏపీ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది ప్రమోషన్లు పునరుద్ధరించినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయం ద్వారా 50 మంది అధికారులకు ప్రమోషన్ వచ్చింది. త్వరలో మరో 100 - 150 మంది అధికారులకు కూడా ప్రమోషన్లకు మార్గం సుగమం అయింది. మొత్తంగా 50 మంది సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోషన్లను ఇస్తూ.. మరో 150 మంది అధికారులకు ప్రమోషన్ల మార్గాన్ని క్లియర్ చేస్తూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

# వీధిదీపాలు సర్పంచ్లకే నిర్వహణ బాధ్యత వారికే అప్పగింత

అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎస్ఈడీ లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవస రమున్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

ఎంపీడీవో పర్యవేక్షణలో గ్రామాల ఎస్ఈడీ డ్యాష్ బోర్డు

రాత్రి పూట ఎల్ ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎస్ఈడీ డ్యాష్ బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎస్ఈడీ లైట్లున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎస్ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉందని అధికారులు సీఎంకు వివరించారు. అన్ని గ్రామాల్లో సర్పం చులకే వీటిని అప్పగిస్తే.. లైట్ల నిర్వహణ, విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని ఎస్ఈడీ లైట్లను హైద రాబాద్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 5.50 లక్షల ఎల్డీ లైట్లు ఉన్నాయని, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ సీఎంకు నివేదించింది. గతంలో ఉన్న ఏజెన్సీ కాంట్రాక్టు ముగియటంతో ఇప్పుడు చాలాచోట్ల లైట్లు వెలగటం లేదని, నిర్వహణ కూడా సరిగా జరగలేదని అధికారులు నివేదించారు. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఎస్ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని సీఎం ఆదేశించారు.

ఎస్ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్ ల ఏర్పాటు

కొత్తగా ఎస్ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎల్ డీ తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించుకోవాలని సీఎం సూచించారు. ఎస్ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్ ల ఏర్పాటు, నిరంతరం అవి పనిచేస్తున్నాయా లేదా, ఏయే ప్రాంతాల్లో ఇబ్బందులున్నాయో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలన్నారు. హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు ప్రతి నెలా రూ.8 కోట్ల కరెంటు బిల్లు చెల్లించాల్సి వస్తుందని, విద్యుత్తు ఆదా చేసేందుకు సోలార్ పవర్ వినియోగించే అంశాన్ని, అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. కోర్ అర్బన్ సిటీ ఏరియాతో పాటు అవుటర్ అవతల ఉన్న మున్సిపాలిటీల్లోనూ ఎస్ఈడీ లైట్ల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కోర్ అర్బన్ సిటీతో పాటు మున్సిపాలిటీల్లో ఎస్ఈడీ లైట్లకు కూడా టెండర్లు పిలవాలన్నారు.సిఎం వద్ద జరిగిన సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, జీ హెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీజన ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి ప్రకటన చేశారు?

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గ్రామాలలోని వీధిదీపాల నిర్వహణ బాధ్యతలను సర్పంచ్‌లకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. గ్రామస్థాయిలో స్వయంప్రతిపత్తిని పెంచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వం ఈ నిర్ణయం గురించి ఎప్పుడు ప్రకటించింది?ఈ ప్రకటనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ప్రభుత్వ సమావేశంలో లేదా అధికారిక కార్యక్రమంలో వెల్లడించారు. పూర్తి అమలు తేదీ, మార్గదర్శకాలు త్వరలోనే విడుదల కానున్నాయి.

# స్వచ్ఛాంధ్రను ఉద్యమంగా చేపట్టాలి

పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. రెండో రోజు కొనసాగుతున్న కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపోందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారుఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఊరట కలిగించే ప్రకటన చేశారు. వడ్డీలేని విద్య రుణాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ రుణాలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పావలా వడ్డీ పథకంతో అనుసంధానిస్తామని చెప్పారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఇది అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ పథకం కింద రుణాల మంజూరుకు ఎటువంటి భద్రత అవసరం లేదని, 14 ఏళ్ల తర్వాత తిరిగి చెల్లించే వెసులుబాటు ఉంటుందన్నారు. నైపుణ్య శిక్షణ కోర్సులకూ ఈ పథకం వర్తించనుందని పేర్కొన్నారు. విద్యార్థులపై ఆర్థిక భారం పడకుండా పావలా వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ సందర్భంగా 'ఆడబిడ్డ నిధి' పథకాన్ని కూడా త్వరలో అమలు చేస్తామన్నారు. దీనిలో భాగంగా నెలకు రూ.1,500 చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు చెప్పారు. ఇది అమ్మాయిల చదువును ప్రోత్సహించడమే లక్ష్యంగా ఉండబోతుందని పేర్కొన్నారు.

ఆర్టీసీ ఆధునికీకరణ.. అన్ని ఏసీ బస్సులే లక్ష్యం

ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ఈవీ బస్సులను ప్రవేశపెట్టే పనిలో ప్రభుత్వం ఉన్నదన్నారు. వాణిజ్య సముదాయాలు, కార్గో సేవలు, ప్రకటనల ద్వారా ఆర్టీసీ ఆదాయాన్ని పెంచేందుకు కూడా ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. దేవుడి దయతో అన్ని బస్సులు ఏసీ బస్సులుగా మారే రోజులు దూరంలో లేవన్నారు.త్వరలో శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలను అందించనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. శ్మశాన వాటికల కోసం అవసరమైన స్థలాల కేటాయింపును కలెక్టర్లు ప్రాధాన్యంగా తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు జర్నలిస్టుల గృహ నిర్మాణ పథకాన్ని కూడా అమలు చేస్తామని చెప్పారు.

రజకుల కోసం ఆధునిక సదుపాయాలు

రాష్ట్రంలోని రజకుల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 25 మందికి మించి ఉన్న ప్రతి చోట ఆధునిక ధోబీఘాట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇస్త్రీ చేసుకునే కోసం షెడ్లు, సోలార్ లేదా విద్యుత్తుతో నడిచే తోపుడు బండ్లు, ఎలక్ట్రిక్ ఇస్త్రీ పెట్టెలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వడ్డెరుల కోసం క్వారీల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకుంటామన్నారు.

యూనివర్సల్ హెల్త్కార్డు, యువతకు ఉద్యోగ మేళాలు

రాష్ట్రంలో త్వరలోనే యూనివర్సల్ హెల్త్కార్డ్ అమలులోకి రానుంది. డిజిటల్ కార్డుల రూపంలో ఇది అందుబాటులోకి రానుందని ఏపీ సీఎం వెల్లడించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల కేవైసీ సమస్యలను పూర్తిగా పరిష్కరించాలన్నారు. ప్రతి జిల్లాలో యువతకు ఉపాధి కల్పించేలా జాబ్ మేళాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.క్రైస్తవులకు సంబంధించిన చర్చిల నిర్మాణానికి మరియు మరమ్మతులకు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. జెరూసలేం యాత్రికులకు కూడా ఆర్థిక సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. క్రైస్తవ ఆస్తుల అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసే అంశంపై చర్చ జరిపి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# తితిదే ఆధ్వర్యంలో ఏపీ వ్యాప్తంగా 1000 ఆలయాల నిర్మాణం

ఆయన మీడియాకు వెల్లడించారు. మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామన్నారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిపిన ఆయన.. తొలిసారిగా బ్రహ్మోత్సవాలను ఇస్రో పరిశీలించబోతున్నట్లు చెప్పారు.''ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. 24 నుంచి అక్టోబరు 2 వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈనెల 24న మీనలగ్నంలో ధ్వజారోహణం, అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబోతున్నాం. ఈనెల 28న శ్రీవారి గరుడసేవకు 3 లక్షల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నాం. చిన్నపిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేయబోతున్నాం" అని బీఆర్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులతో కలిపి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ని బీఆర్ నాయుడు విడుదల చేశారుతిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)పై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ధార్మిక సంస్థ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఇకపై అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వారిపై క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాలక మండలి సమావేశంలో తీర్మానం చేశామన్నారు.మంగళవారం టీటీడీ పాలక మండలి సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల వేళ.. వాహన సేవను తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ పాలక మండలి నియమించిన తర్వాత జరుగుతున్న మొదటి బ్రహ్మోత్సవమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. సెప్టెంబర్ 24వ తేదీ సాయంత్రం సీఎం చంద్రబాబు నాయుడు వారికీ పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అదే రోజు.. 2026 క్యాలెండరు, డైరీలను ఆయన ఆవిష్కరిస్తారని చెప్పారు. ఇక సెప్టెంబర్ 25వ తేదీ ఉదయం యాత్రి సముదాయాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు.ఇక ఇస్రో సౌజన్యంతో క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. అలాగే తిరుమలలో విద్యుత్, పుష్పాలంకరణను అత్యంత సుందరంగా చేపడుతున్నట్లు వివరించారు. గరుడ సేవ రోజు.. మూడు నుంచి నాలుగు లక్షల మంది భక్తులు తిరుమలకు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.అనుమతించబోమన్నారు. ఆ రోజుల్లో ఈ లేఖలను రద్దు చేశామని చెప్పారు. దాదాపు 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్‌గా పెట్టుకున్నామన్నారు. తిరుపతిలో అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు ఎల్ఈడి స్క్రీన్‌లను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జరిగే బ్రహ్మోత్సవాలకు కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఇక శ్రీవారి మెట్టు దారిలో 24 గంటలు భక్తులను అనుమతిస్తామని స్పష్టం చేశారు. ముంబాయికీ చెందిన వారితో శ్రీవారి బ్రహ్మో త్సవాలను చిత్రికరిస్తామన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో కర్ణాటకలో 7ఎకరాల్లో శ్రీవారి ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అనంతవరంలోని శ్రీవారి ఆలయంలో రూ. 7.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు దళిత వాడల్లో రూ. 10 నుంచి రూ. 20 లక్షల నిధులతో 1000 ఆలయాలు నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సంగతి తెలిసిందే.ఈ పర్యటన నేపథ్యంలో రాహుల్ అక్కడి పోలీసులపై ఫైర్ అయ్యారు. అక్కడ ఉన్న ఓ సరిహద్దు గ్రామాన్ని సందర్శించేందుకు పోలీసులు అభ్యంతరం తెలపడమే అందుకు కారణంగా తెలుస్తోంది.అసలేం జరిగిందంటే.. గురుదాస్‌పూర్‌లోని రావి నది అవతల ఉన్న సరిహద్దు గ్రామమైన తూర్‌లోని వరద బాధితులను కలవాలని రాహుల్ అనుకున్నారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా పంజాబ్ పోలీసులు అందుకు నిరాకరించారు. ఈక్రమంలోనే రాహుల్ వారిపై విరుచుకుపడ్డారు.భారత భూభాగంలోనే నన్ను సురక్షితంగా ఉంచలేమని చెబుతున్నారా?. మిమ్మల్ని రక్షించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. కానీ, రావి నది అవతల ఉన్న గ్రామాన్ని చూపిస్తూ.. భారతదేశం అని చెబుతున్నారు. ఇది భారత్ కాదా?. మీరు రక్షించలేనందున నన్ను అక్కడికి వెళ్లొద్దని చెబుతున్నారా? అంటూ ఆయన పోలీసులపై విరుచుకుపడ్డారు.

# శ్రీమహావిష్ణువు విగ్రహానికి ఘోర అపచారం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే అలిపిరి నడకమార్గం వద్ద శ్రీమహావిష్ణువు విగ్రహాన్ని టీటీడీ యాజమాన్యం నిర్లక్ష్యంగా పడేసిందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను విడుదల చేశారు.అలిపిరిలోని పాత చెక్ పాయింట్ వద్ద ఉన్న కారు పార్కింగ్ ప్రాంతంలో మలమూత్రాలు, మద్యం సీసాలు పడేసే చోట విష్ణుమూర్తి విగ్రహాన్ని వదిలేయడం దారుణమని భూమన ఆవేదన చెందారు. ఆ విగ్రహాన్ని చూస్తుంటే కన్నీళ్లు ఆగడం లేదని ఆయన వాపోయారు. హైందవ ధర్మం పట్ల, హిందూ దేవతల విగ్రహాల పట్ల ప్రస్తుత టీటీడీ యాజమాన్యం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన మండిపడ్డారు.ఈ ఘటనకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్, పాలకమండలి సభ్యులు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ తీవ్రమైన విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించాలని కోరారు. హిందుత్వ సంస్థలు, మఠాధిపతులు ఈ అపచారాన్ని గమనించి మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. టీటీడీ నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ, విగ్రహం ఉన్న ప్రదేశాన్ని చూపిస్తూ ఆయన వీడియో విడుదల చేశారు. తిరుమల శ్రీవారి అనుగ్రహంతోనే తాను రెండుసార్లు టీటీడీ చైర్మన్‌గా, మూడుసార్లు బోర్డు సభ్యుడిని అయ్యానని.. అలాంటి తనపై ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ఎవరూ నమ్మరని టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి చెబుతున్నారు. అలిపిరి వద్ద స్వామివారి విగ్రహానికి అపచారం జరిగిన పరిణామంపై ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. అలిపిరి వద్ద ఘోర అపచారం జరిగింది. అది చెబితే నాపై కేసు పెడతామని బెదిరిస్తున్నారు. అది శ్రీవారి విగ్రహం కాదని.. శనీశ్వర విగ్రహం అని అంటున్నారు. శిల్పి చెక్కి పడేశాడని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. శంఖు చక్రాలు ధరించిన విగ్రహం శని విగ్రహం ఎలా అవుతుంది?. శని విగ్రహానికి విల్లు, బాణం ఉంటుంది. కాబట్టి.. అది ముమ్మాటికీ శ్రీ మహావిష్ణువు విగ్రహమే. నిఘా వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. ఏడాదిన్నర కాలంగా మీరు ఏమి చేస్తున్నారు?. వైఖానస ఆగమ సత్రం తెలియని వాళ్ళు నాపై అసత్యాలు మాట్లాడుతున్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తేనే దైవానుగ్రహంతో బోర్డు సభ్యులయ్యాం అని మీరు చెప్పుకుంటున్నారు. అదే స్వామివారి అనుగ్రహంతో రెండుసార్లు చైర్మన్, మూడుసార్లు బోర్డు సభ్యుడిని అయ్యాను నేను. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపినా వాస్తవాలే చెబుతుంటాను నేను. హిందూ ధర్మం పట్ల పూర్తి నమ్మకం ఉన్నవాడిని. కాబట్టి నాపై ఎన్నిసార్లు.. ఎంత దుష్ప్రచారం చేసినా ఎవ్వరు నమ్మరు. రాజకీయాలు కంటే నాకు హిందూ ధర్మ పరిరక్షణే నాకు ముఖ్యం. నేను నాయకుడ్ని కాదు.. స్వచ్ఛమైన హిందువును అని భూమన ఉద్ఘాటించారు.భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన బిహార్ అంటే బీడీ అంటూ ప్రతిపక్ష నాయకులు చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బిహార్‌లో తయారైన రైలింజిన్లు ఆఫ్రికా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ విషయం కాంగ్రెస్, ఆర్జేడీ నేతలకు నచ్చడం లేదు. బిహార్‌లో అభివృద్ధి ఛాయలు కనిపించినప్పుడల్లా ఈ నేతలు చెలరేగిపోతున్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు ఏకమై బిహార్‌ను బీడీతో పోలుస్తూ సోషల్ మీడియా వేదికలపై చెలరేగిపోతున్నారు'అని ఆయన అన్నారు. 'ఈ రెండు పార్టీల నేతలు సొంత కుటుంబసభ్యుల గురించే ఎప్పుడూ ఆందోళన చెందుతుంటారు. మీ కుటుంబం సంక్షేమం వారికి పట్టదు. కానీ, మోదీకి మీరందరూ కుటుంబ సభ్యులే. అందుకే సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ అని మోదీ అంటున్నారు. మీ కుటుంబం, సంక్షేమం, మీ బాగోగుల గురించి శ్రద్ధ తీసుకుంటున్నారు'అని తెలిపారు. బిహార్, పశ్చిమబెంగాల్, అస్సాం వంటి రాష్ట్రాల్లో అక్రమ వలసదారులకు ప్రతిపక్షాలు అండగా నిలుస్తున్నా యని, వీటి తీరుతో ఆయా రా ష్ట్రాల జనాభాలో తీరుతెన్నుల్లో తీ వ్రమైన మార్పులు సంభవిస్తున్నా యని ఆయన హెచ్చరించారు. ఆయా రాష్ట్రాల్లోని వారు తమ తోబుట్టువులు, కుమార్తెల ఆత్మ గౌరవం గురించి ఆందోళన చెందుతున్నారని తెలిపారు.దేశ భద్రత, వనరులను ప్రతిపక్షాలు ఫణంగా పెడుతున్నాయని ప్రధాని మోదీ విమర్శించారు. విదేశాల నుంచి అందుతున్న మద్దతుతో వలసదారులకు మద్దతుగా యాత్రలు నిర్వహిస్తూ నినాదాలు చేస్తూ నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారంటూ కాంగ్రెస్ చేపట్టిన ఓటర్ అధికార యాత్రనుద్దేశిస్తూ నిప్పులు చెరిగారు. ప్రతి చొరబాటుదారునూ దేశం నుంచి వెళ్లగొట్టేందుకు ఎన్‌డీఏ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.40 వేల కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించారు. పుర్నియా ఎయిర్‌పోర్టులో కొత్తగా అభివృద్ధి పర్చిన టెర్మినల్ భవన సముదాయాన్ని ప్రారంభించారు. పుర్నియా%-%కోల్‌కతా మార్గంలో మొదటి విమానాన్ని జెండా ఊపి ప్రారంభించారు. మఖానా రంగం అభివృద్ధికి నేషనల్ మఖానా బోర్డు ద్వారా రూ.475 కోట్లు వెచ్చిస్తా మని ప్రకటించారు. భాగల్పూర్‌లో రూ.25 వేల కోట్లతో నిర్మించే థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు, రూ.2,680 కోట్ల కోసి-మెచి ఇంట్రా స్టేట్ రివర్ లింకు ప్రాజెక్టుకు శంకుస్థాపనలు చేశారు. బిహార్‌లో వలస చొరబాట్లు పెరగడానికి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలే కారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు.

# ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్.. తమ్సా మహోగ్రరూపంతో రెడ్ అలర్ట్

ప్రవహిస్తోంది. దీంతో రెడ్ అలర్ట్ జారీ చేశారు. వరదల ధాటికి ఇద్దరు గల్లంతు కాగా.. వాళ్ల ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. పలు నివాసాలు.. దుకాణ సముదాయాలు నీట మునిగి నాశనం అయ్యాయి. కార్లు, ఇతర వాహనాలు కొట్టుకుపోయాయి.రాత్రి కురిసిన వానకు భారీగా వరద చేరడంతో తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం దగ్గర తమ్సా నది మహోగ్రరూపంతో ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానతో.. నీటి మట్టం అంతకంతకు పెరిగిపోతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ కుంకుమ్ జోషి పర్యవేక్షణలో రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పీడబ్ల్యూడీ సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంతో ఇవాళ అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. మరోవైపు సీఎం పుష్కర్ సింగ్ ధామీ అధికార యంత్రాంగం ద్వారా అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు.. డెహ్రాడూన్ క్లౌడ్‌బరస్ట్‌తో రిషికేశ్‌లోని చంద్రభాగా నది ప్రవాహం కూడా పెరుగుతోంది. దీంతో తీర ప్రాంత ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేశారు. నదిలో చిక్కుకుపోయిన ముగ్గురిని రక్షించే ఎన్డీఆర్ఎఫ్ సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. ఇంకోవైపు.. పితోరాఘడ్ జిల్లాలో భారీగా కొండచరియలు విరిగిపడడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఉత్తరకాశీ, చమోలీ, రుద్రప్రయాగ, పౌరీ, భాగగేశ్వర్, నైనిటాల్ జిల్లాల్లో ఈ వర్షాకాలం సీజన్‌లో క్లౌడ్ బరస్ట్‌లు సంభవించాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటిదాకా ప్రకృతి విపత్తులతో 85 మంది మరణించగా.. 128 మంది గాయపడ్డారు. మరో 94 మంది ఆచూకీ లేకుండా పోయారు. సెప్టెంబర్ 11వ తేదీన ప్రధాని మోదీ డెహ్రాడూన్‌ను సందర్శించి.. సహాయక చర్యలను సమీక్షించారు. వరద ప్రభావిత ప్రాంతాలకు 1,200 కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించారు.

# వైయస్సార్ సిపి యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో చలో మెడికల్ కాలేజ్'



ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: రాష్ట్ర ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడటమే మా లక్ష్యం. వై.యస్. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సంకల్పం తీసుకుని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు . 1923 నుండి 2019 వరకు రాష్ట్రంలో కేవలం 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలే ఉండగా, 2023 సెప్టెంబర్ 15న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను ఒకేసారి ప్రారంభించడం ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కొత్త దశను ప్రారంభించారు. ఈ ఐదు కాలేజీలతో 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు పాడేరు, పులివెందుల కాలేజీలను కూడా అడ్మిషన్లకు సిద్ధం చేశారు. ఇలాంటి ప్రజా ప్రయోజనాన్ని దెబ్బతీయడానికి ప్రస్తుత ప్రభుత్వం మిగిలిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించే ప్రయత్నం చేయడం అత్యంత దారుణం. రాష్ట్ర ప్రజలంతా దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము. ఇక రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు మళ్లీ నిలిచిపోవడం ప్రజలకు మరింత కష్టాలు తెచ్చిపెడుతోంది. రూ.2,500 కోట్లకు పైగా బకాయిలను విడుదల చేయకపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రులు సమ్మెలోకి వెళ్లాయి. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం, పథకం అమలుపై నిర్లక్ష్యం చూపడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజల వైద్య సేవలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుకలు కెకె రాజు ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ.. యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో చలో మెడికల్ కాలేజ్' పేరుతో విశాఖపట్నం జిల్లాకు చెందిన పార్టీ నాయకులు , అన్ని అనుబంధ విభాగాల నాయకులను కలిసి సెప్టెంబర్ 19వ తేదీన ఉదయం 10 గంటలకి పాడేరు నియోజకవర్గం పార్టీ కార్యాలయం నుండి .. మెడికల్ కాలేజీల దగ్గరకు శాంతియుతంగా పెద్ద ఎత్తున వెళ్ళి, వాస్తవ పరిస్థితులను మీడియా ద్వారా ప్రజలకు వివరించే కార్యక్రమం జరుగును అని అంబటి శైలేష్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కనకల ఈశ్వరరావు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు జాడ శ్రావణ్ కుమార్, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు కాగితాల రవికిరణ్, తాడి రవితేజ, మువ్వల సతోష్ కుమార్ , యువజన విభాగం నాయుకులు బొట్ట రాజు , ప్రేమ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 17యువతరం న్యూస్: వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలు జీవీఎంసీలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, వ్యయ పరిశీలకులు సి.వాసుదేవరెడ్డి లతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవీఎంసీ లోని వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించామని తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ పూజ హిందువులు ఘనంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. బ్రహ్మకుమారుడే విశ్వకర్మ అని, ఆయన ప్రపంచ సృష్టికర్తగా కీర్తింపబడ్డాడని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు పరిపాలించిన ద్వారకా నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనంతో పాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారు చేశారని, ఆయనను దివ్య వద్రంగి అని కూడా పిలుస్తారని అదనపు కమిషనర్లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసి భూములను పరిశీలించిన పరిశ్రమల శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎన్.యువరాజ్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్





ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: మాకవరపాలెం మండలం రాచపల్లి గ్రామంలో ఉన్న 737 సర్వే నంబర్లు గల ఏపీఐఐసి ప్రభుత్వ భూములను బుధవారం పరిశ్రమల శాఖ ప్రభుత్వ కార్యదర్శి యువరాజ్ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తో కలిసి పరిశీలించారు. ఏపీఐఐసీ ఆధీనంలో ఉన్న 290 ఎకరాలకు సంబంధించిన భూములు 737 సర్వే నంబర్ లో ఉన్న 400 ఎకరాల భూమి మ్యాపును పరిశీలించారు. అనంతరం మాకవరపాలెం నుంచి ఎలమంచిలి నియోజకవర్గం వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు (ఎమ్ఎస్ఎమ్ఇ)పార్కులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఏపీఐసీసీ భూముల్లో భారీ పారిశ్రామిక కేంద్రాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మిగిలిన భూమిలో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే కంపెనీలకు సరిపడేంత వాటర్ సోర్స్ కూడా ఈ ప్రాంతంలో ఉందని తెలిపారు. ప్రస్తుతం రైతులకు సంబంధించిన జిరాయితీ భూములు ఏవైతే ఏపీఐఐసీ రికార్డులో నమోదయి ఉన్నాయో వాటిని నెల రోజుల్లో తొలగించి రైతుల పేరున ఆన్లైన్ చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో వి.విరమణ, జోనల్ మేనేజర్ ఎపిఐఐసి నరసింహం, తహసీల్దారు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన

## బిజెపి బుక్కరాయ సముద్రం మండల అధ్యక్షులు భూమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా అనంతపురం నగరంలో బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం స్థానిక గడియార స్తంభం దగ్గర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి మోడీ మీద అభిమానంతో రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చందమోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశంలో 2014 లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రామికుడిగా, ఒక సేవకుడిగా పనిచేస్తున్నారని, భారతదేశాన్ని ప్రపంచంలోనే విశ్వ గురువుగా నిలిచే విధంగా వారు కృషి చేస్తున్నారని, ప్రపంచ దేశాలు అతలాకుతులమవుతున్న సందర్భంలో 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం మాత్రం నరేంద్ర మోడీ నాయకత్వం గత 12 సంవత్సరాలుగా ఆదరిస్తున్నారని, ప్రపంచ దేశాలు అంతా కూడా నరేంద్ర మోడీ సలహాలు తీసుకుంటున్నారని ఇలాంటి ప్రధానమంత్రి మనకు ఉండడం మన అందరి అదృష్టం. వారికి తోడుగా మనందరం కూడా నిలబడాలని వారు తెలిపారు.

# హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా నినాదం

## మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది

## రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య భీమా

## ప్రజారోగ్యంపై రాష్ట్రం చేస్తున్న వ్యయం రూ.20 వేల కోట్లు

## విశాఖలో స్వస్థ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యం పై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా ఉండి మంచి పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలో మనదేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. 2038 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ కల సాకారంతో పేదరిక నిర్మూలన మనం చూడబోతున్నాం. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అలాగే దేశానికి సమర్థవంతమైన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ పనిచేస్తున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా రాష్ట్రం బాగుంటుంది. మంచి ఆరోగ్యం కోసం చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి మహిళ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇవాళ్టి నుంచి అక్టోబర్ 2 తేదీ వరకూ 15 రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం. రాష్ట్రమంతటా 13,944 హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. తల్లిబిడ్డా ఆరోగ్య రక్షణ కోసం కార్డులు జారీ, గర్భిణీ స్త్రీల సంరక్షణతో పాటు పిల్లలకు టీకాలు వేయడంపై దృష్టి పెట్టాం. రక్తహీనత, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తాం. హైబీపీ, షుగర్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, టీబీ తదితర అన్నిరకాల వైద్య పరీక్షలు ఈ కార్యక్రమంలో ఉచితంగా చేస్తాం. గైనకాలజీ, ఈఎన్‌టీ, నేత్ర, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్ సర్జన్, పీడియాట్రిషన్ డాక్టర్లు ఈ శిబిరాల్లో వైద్య సేవలు అందిస్తారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది ఆరోగ్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్ల వ్యయం చేస్తోందని తెలిపారు. దీనిపై మాట్లాడుతూ.. "ఇంట్లో ఎవరికి ఆరోగ్యం బాగో లేకపోయినా ఆ కుటుంబమంతా ఇబ్బంది పడుతుంది. నేటి కాలంలో వైద్య ఖర్చుల కంటే ఆస్పత్రి ఖర్చులే ఎక్కువయ్యాయి. అందుకే ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకువచ్చాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పేదలకు రూ.25 లక్షల వరకూ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు భరిస్తుంది. ఈ రోజు నుంచి వచ్చే నెల 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసంగా పాటిస్తున్నాం. ప్రత్యేక థీమ్‌తో ఆరోగ్య పద్ధతులను పాటించేలా చూస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా రూపొందించేందుకు టాటా, గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రాజెక్ట్ సంజీవని చేపట్టాం. విశాఖలోని మెడ్ టెక్ జోన్ ద్వారా వైద్య పరికరాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయి". అని సీఎం అన్నారు.

### మహిళాభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

మహిళలకు ఓ వైపు సంక్షేమం అందిస్తూనే మరోవైపు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇంట్లో ఎందరు పిల్లుంటే వారందరికీ తల్లికి వందనం ఇచ్చాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. డ్వాక్రా , మెప్మా సంఘాలతో మహిళల ఆర్థిక స్థితిగతులు మార్చాం. డ్వాక్రా మహిళల పొదుపు రూ. 20 వేల కోట్ల పైనే ఉంది. డ్వాక్రా రుణాలు కట్టని వారు 2 పర్సంట్ మాత్రమే ఉన్నారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. లక్షమంది మహిళలను లక్షాధికారులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మొదటిసారిగా ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు ఇవ్వగా...ప్రధాని మోదీ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ వాసులది మంచి మనసు. హుద్ హుద్ విపత్తు సమయంలో వారు చూపిన చొరవ , సేవను నేను మర్చిపోలేను. విశాఖ బెస్ట్ సిటీ అని నేను ఎక్కడికి వెళ్లినా చెబుతాను. దేశంలోనే మహిళలకు సురక్షిత ప్రాంతం విశాఖ. విశాఖకు త్వరలో గూగుల్ వస్తోంది. భవిష్యత్ లో దేశంలోనే గొప్ప నగరంగా విశాఖ తయారుచేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

# జి.ఎస్.టి సంస్కరణలతో వికసిత్ భారత్ కు పునాదులు











## జి.ఎస్.టి 4 స్లాబ్ ల నుండి రెండు స్లాబ్ లకు తగ్గింపు

## ప్రజల పై భారం తగ్గించడమే ధ్యేయంగా జి.ఎస్.టి 2.

## మధురవాడ లో జరిగిన జి.ఎస్.టి అవగాహనా సదస్సులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబరు 17 యువతరం న్యూస్: దేశం లో అన్ని వర్గాల ప్రజల పై ప్రభావం చూపేది జి.ఎస్.టి మాత్రమేనని, అందుకే ప్రజలందరికీ భారం తగ్గించేలా , అందరికి ఆమోదయోగ్యమైన సంస్కరణలను చేపట్టడం జరిగిందని కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు ప్రధాని ఆశయసాధనకు తోడ్పాటును అందిస్తామని , వికసిత్ భారత్ కు పునాదులు వేస్తాయని తెలిపారు. మధురవాడ లో వి.కన్వెన్షన్స్ నందు జరిగిన జి.ఎస్.టి అవగాహనా సదస్సులో మంత్రి పాల్గొన్నారు. తొలుత పలు వాణిజ్య సంస్థల ప్రతినిధుల సందేహాలకు, ప్రశ్నలకు ఆమె సమాధానాలు ఇచ్చారు. అనంతరం జి.ఎస్.టి పై గత స్లాబ్ లు ప్రస్తుత స్లాబ్ లు, ఏయే వస్తువుల పై ఎంతెంత పన్ను తగ్గించారు, పన్ను నుండి పూర్తిగా మినహాయింపు పొందిన వస్తువులు తదితర అంశాల పై సమగ్రంగా పవర్ పాయింట్ పై వివరించారు. గతం లో 5,12,18,28 శాతం గా ఉండే పన్నులు ప్రస్తుతం 5, 18 శాతం మాత్రమే అమలులోకి వస్తున్నాయని తెలిపారు. ఈ నెల 22 నుండి కొత్త జి.ఎస్.టి అమలులోకి వస్తుందని, 12 శాతం జి.ఎస్.టి ఉండే వస్తువులు 99 శాతం వరకు 5 శాతం జి.ఎస్.టి లోకి వెళ్లాయని, అలాగే 28 శాతం ఉన్న వస్తువులు 90 శాతం వరకు 18 శాతం పన్ను లోకి వెళ్లాయని, దీని వలన పేద, మధ్య తరగతి వారి ఖర్చు తగ్గి, వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానంగా వైద్య, ఆరోగ్యానికి సంబంధిన ఎక్విప్మెంట్, మందుల పై ఎటువంటి జి.ఎస్.టి లేదని తెలిపారు. రైతులకు సంబంధించిన పరికరాలు, ఎం.ఎస్.ఎం.ఈ తదితర రంగాల పై జి.ఎస్.టి ని తగ్గించడం జరిగిందన్నారు. ప్రజలు చెల్లించే పన్నులను సక్రమంగా ఖర్చు చేసే బాధ్యత ప్రభుత్వం పై ఉండాలని, జి.ఎస్.టి నుండి దేశానికి వచ్చే ఆదాయాన్ని తిరిగి ప్రజలకే అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపం లో అందించడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారుల, ఎయిర్పోర్ట్ లు, పోర్ట్ లు, తదితర మౌలిక వసతుల కల్పనకు ఈ పన్నులు ఉపయోగ పడతాయన్నారు. వినియోగదారులు, వాణిజ్య వేత్తలు, తయారీ దారు, ఎగుమతిదారులు, ప్రభుత్వం కూడా లబ్ది పొందడమే సంస్కరణల ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జి.ఎస్.టి సంస్కరణలు అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదని, అంతకు ముందు కౌన్సిల్ సమావేశం లో అన్ని రాష్ట్రాల సమక్షం లో మేధో మధనం చేసి, ప్రజల కోసం, దేశం కోసం తీసుకున్న గొప్ప నిర్ణయమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా , ఆర్థికంగా ప్రజలకు, ప్రభుత్వానికి మేలు జరిగేలా జి.ఎస్.టి సంస్కరణలు ఉన్నాయన్నారు. కోవిడ్ కాలం లో కూడా ఆర్థిక సంక్షోభం తలెత్తకుండా దేశాన్ని నడిపిన ప్రధాని మోడీ ఐ.సి.యు లో నున్న మన రాష్ట్రానికి ఆక్సిజన్ అందించారని పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య శాఖామంత్రి వై.సత్యకుమార్ మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక శాఖను పటిష్ఠ0గా నిర్వహించిన మంత్రి నిర్మలా సీతారామన్ సంస్కరణలు పేదలకు మేలు చేసేవిగానే ఉంటాయని అన్నారు. ప్రపంచంలో నే అత్యధిక జిడిపి నమోదైన దేశంగా భారత్ ను నిలిపారని, అతి తక్కువ కాలం లోనే మోడీ నిర్మాణాత్మక చర్యల వలన ప్రపంచం లో 11 వ స్థానం లో నున్న భారత్ ప్రస్తుతం 4 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా నిలిచిందని తెలిపారు. త్వరలోనే 1వ స్థానం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎం.ఎల్.ఏ, ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు,బి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ్, జి.ఎస్.టి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, బి.ఎన్.ఐ, టెక్స్టైల్స్, పాప్సి, హోటల్స్, స్టీల్, క్రెడాయ్, టాక్స్ పేయర్స్ తదితర వాణిజ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ,ఆసుపత్రి లో..స్వస్థ్ నారీ,సశక్త్,పరివార్ అభియాన్









అమడగూరు సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: అమడగూరు మండల కేంద్రంలోని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ, ముఖ్యంగా అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు అన్ని రకాల పరీక్షలు చేస్తారని వైద్యాధికారి డా. అపర్ణ తెలిపారు. గర్భవతులకు, బాలింతలకు, కిషోర బాలికలకు మరియు వయో వృద్ధులందరి కి,అన్ని రకాల పరీక్షలు చేస్తారన్నారు. కార్యక్రమం ఈ నెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు అన్ని సచివాలయాలో జరుగుతుందన్నారు.పోషణ్ అభియాన్ గురించి, అంగన్వాడి సూపర్ వైజర్ గంగాదేవి విపులంగా తెలియచేశారుప్రధాని నరేంద్రమోడీ గారి జన్మదినం సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు, క్యాంపునకు విచ్చేసిన గర్భవతులకు, కిషోర బాలికలకు మరియు ఇతరులందరికీ అరటి పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ అపర్ణ, అంగన్వాడి సూపర్వైజర్ గంగాదేవి, పక్రుదీన్, ఇర్ఫాన్ భాష సర్పంచ్ షబ్బీర్, చంద్ర, కార్తీక్ రెడ్డి, నాగమ్మ, రాము బిజెపి నాయకులు కన్వీనర్ వేమ నారాయణ, మేకల రమేష్, ఇందుకూరు సురేందర్ రెడ్డి, ఐ రాము, జయచంద్ర రెడ్డి, సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది,మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# 22 నుండి కాళికామాత దసరా ఉత్సవాలు

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టంబర్ 17 యువతరం న్యూస్: ఈ నెల 22 వ తేదీ నుండి విశ్వరూప నగర్ శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవాలయం లో కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని దేవాలయ కమిటీ అధ్యక్షులు ప్రముఖ శిల్పి దురగడ్డ రవింద్రాచారి పేర్కొన్నారు. బుధవారం దేవాలయం లో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రవీంద్ర చారి మాట్లాడుతూ కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఆశ్వీజ శుద్ధ పాడ్యమి 22-9-2025. సోమవారం నుండి 3-10-2026 శుక్రవారం వరకు జరుగుతాయని అన్నారు. ఉపాధ్యక్షుడు కృష్ణమాచారి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవములలో ప్రతిరోజు సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహిస్తున్నామన్నారు. మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ మాట్లాడుతూ కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో మహిళా కమిటీ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మహిషాసుర మర్దిని నిర్వహిస్తున్నామన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు విజయ్ కుమార్ ఆచారి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవములు అందరి సహాయ సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆళ్లగడ్డ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు కే రామాచారి విశ్వకర్మ మాట్లాడుతూ కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఆశ్వీజ శుద్ధ పాడ్యమి సోమవారం అమ్మవారి కలశ స్థాపనతో ప్రారంభమై 29వ తారీకు మూలా నక్షత్రం పురస్కరించుకొని అమ్మవారి బిందెసేవ కార్యక్రమం పట్టణంలోని ప్రతి విశ్వబ్రాహ్మణుడి ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారని 30న దుర్గాష్టమి 2వ తారీకు విజయదశమి విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తూ సాయంత్రం నాలుగు గంటలకు సెమీ దర్శనం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అమ్మవారి గ్రామోత్సవం మరియు మూడవ తారీకు అమ్మవారి వసంతోత్సవం మధ్యాహ్నం మహా నివేదన కార్యక్రమంతో ముగుస్తాయని అన్నారు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆధ్యాత్మిక వక్తల చేత ప్రవచనాలు నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమాలకు 22వ తారీకు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి మరియు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పాల్గొంటారని 24న తెలంగాణ రాష్ట్రం నందికొండ పీఠాధిపతులు డాక్టర్ శ్రీకాంత్ ఇంద్ర స్వామి వారు విచ్చేయుచున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# గిరిజనయేతురుడి ధన దాహానికి ఆదివాసీలు బలి



జి మాడుగుల సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: కొంతమంది ఆదివాసులను వశపరచుకొని ఆదివాసీలు, ఆదివాసీలే కొట్టుకునేలా చేస్తున్న గిరిజయేతరుడు 1/70 చట్టానికి విరుద్ధంగా ఏజెన్సీలో వందల ఎకరాల ఆదివాసి భూముల్లో జామాయిల్ సాగు. ఆదివాసి భూముల్లో నాన్ ట్రైబల్ జామాయిల్ సాగు అరికట్టాలి- ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్. మంగళవారం నాడు ఏటపాకలో ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం జరిగింది. ఈ సమావేశం ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, నందిగామ కు చెందిన ఓ గిరిజనయేతరుడు ఆదివాసీల అమాయకత్వాన్ని, అవసరాలను ఆసరాగా చేసుకొని ముందుగా కొంచెం డబ్బు ఇస్తూ ఆ డబ్బును ఆదివాసులు తిరిగి ఇవ్వలేని సమక్షంలో వారిని బెదిరించి వారి భూములలో జామాయిల్ సాగు చేయటం చేస్తున్నాడని ఆయన అన్నారు. ఇదే వ్యక్తి గత ఐదు సంవత్సరాల క్రితం కుసుమనపల్లి గ్రామ పరిధిలో సుమారు 150 ఎకరాలు వరకు జామాయిల్ సాగు చేసి ఆ భూములు గల ఆదివాసులను మోసం చేయడం జరిగిందని, ఆ సమయంలో కుసుమనపల్లి గ్రామస్తులు ఆదివాసి సంక్షేమ పరిషత్ ని ఆశ్రయించడంతో ఆనాటి మండల తాసిల్దార్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేసిన సందర్భాలు ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఆ తర్వాత ఒకరు, ఇద్దరు ఆదివాసులకు లంచం డబ్బులు ఎర్ర సూపి గ్రామస్తులను మభ్యపెట్టి గుట్టు చప్పుడు కాకుండా రాత్రికి రాత్రే జామాయిల్ నరికి అమ్మేసుకున్నాడని. ఆ తర్వాత కుసుమనపల్లి గ్రామంలో చాలామంది ఆదివాసీలు అతన్ని వ్యతిరేకించటం తోటి ఆ ప్రాంతాన్ని వదిలేసి పట్టుచీర, విస్సాపురం, ఎర్ర బోరు, పూసగూడెం, వినాయకపురం, మాధవరావుపేట, బండి రేవు, నల్లకుంట, గర్భకుంట, కన్నాపురం తదితర ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో జామాయిల్ సాగు చేస్తూ ఆదివాసులను మోసం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఇంతే కాక కుసుమన్ పల్లి గ్రామంలో కొంతమంది ఆదివాసులను తన గుప్పెట్లో పెట్టుకుని ఆదివాసీలు ఆదివాసులు తన్నుకునేలా ప్రోత్సహిస్తున్నాడని ఆయన అన్నారు. ఆదివాసులు అడగకపోయినా ముందుగానే కొంత డబ్బులు ఇచ్చి వాళ్లు తిరిగి ఇవ్వలేని సమయాన్ని వేచి చూసి ఆ సమయంలో వాళ్ళ భూములను కాజేసి జామాయిల్ సాగు చేయటం చేస్తున్నాడని. కొంతమంది జామాయిల్ సాగుకు భూమి ఇవ్వడం కుదరదని చెప్పడంతో పోలీస్ కేసులు పేరుతోటి బెదిరింపులకు పాల్పడుతున్నారని. ఒక ఆదివాసి ప్రజా ప్రతినిధి మీద కూడా బెదిరింపులకు గురిచేస్తూ ఎటపాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన అన్నారు. ఆదివాసులను మభ్యపెడుతూ మోసం చేస్తూ మరోపక్క కేసులు పెడుతూ భయపడుతున్నటువంటి ఇటువంటి నాన్ ట్రైబల్స్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గిరిజన ఏతరుడి వలన ఆదివాసి కుటుంబంలో రక్త సంబంధాలు కూడా తెగిపోతున్నాయని భూములు విషయంలో ఆదివాసీలు ఒకరిపై ఒకరు కేసులు వేసుకునే పరిస్థితి వస్తుందని దీని అంతటికి కారణం కూడా ఈ నందిగామకు చెందిన నాన్ ట్రైబల్ వ్యక్తే అని మండిపడ్డారు. రాజకీయ పార్టీ అండదండలతోటి ఆదివాసులను కేసులు పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తే ఆదివాసి సంక్షేమ పరిషత్ ఊరుకోదని త్వరలోనే ఆ నాన్ ట్రైబల్ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా చేస్తున్న జామాయిల్ సాగుకు సంబంధించిన వివరాలతో రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులకు జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఆదివాసులు కూడా తమ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి భూముల్లో నాన్ ట్రైబల్స్ ఎటువంటి వ్యాపారాలు వ్యవసాయాలు చేయకూడదని చట్టాలు ఉన్నాయని కావున మన ఆదివాసి చట్టాలను నాన్ ట్రైబల్స్ కు తాకట్టు పెట్టవద్దని హితవుపలికారు. అలాగే నా ట్రైబల్స్ చెప్పుడు మాటలకు, కుట్రలకు మోసపోవద్దని కొంతమంది ఆదివాసీలే నాన్ ట్రైబల్స్ మోచేతి నీళ్లు తాగుతూ ఆదివాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అటువంటి జాతి ద్రోహులు కూడా ఆదివాసి సంక్షేమ పరిషత్ తగిన బుద్ధి చెబుతుందని ఆయన హెచ్చరించారు. అలాగే ప్రభుత్వాలు పోడు పట్టాలు ఇచ్చింది జీవనాధార ఆహార పంటలు వేసుకుని బ్రతకడానికి కోసమని అంతేకానీ జామాయిల్ వంటి వాణిజ్య పంటలు వేసి భూమిని నాశనం చేయడం కోసం కాదని ఆదివాసులు తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఆదివాసి భూముల్లో నాన్ ట్రైబల్స్ చేస్తున్న జామాయిల్ సాగు పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదివాసులను మోసం చేస్తున్నటువంటి గిరిజనయే తరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోసం రాజులు ( సర్పంచ్-సీతాపురం), ఇర్ప రాజమ్మ, సోందే నాగేశ్వరరావు, ఇర్ప రమణ, సత్యమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదుకు చివరి గడువు

## జిల్లా వ్యవసాయధికారిణి ఉమామహేశ్వరమ్మ



బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: మండలములో రైతులు సాగు చేసిన పంటలను ఈ నెల 30 వ తారీకు లోగ నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయధికారిణి తెలియజేసారు. రైతులు తమ పొలం లో వేరుశనగ, కంది ఆముదం వరి మొక్కజొన్న మొదలగు వ్యవసాయ పంటలే కాకుండా ఉద్యానపంటలయిన అరటి చీని దానిమ్మ అల్ల నేరేడు మొదలగు పంటలను ఆకు కూరలు కూరగాయలు పూలు మొదలగు సాగు చేసిన పంటలను రైతుకు తమ గ్రామములలోని రైతు సేవ కేంద్ర సహాయకులను కలిసి నమోదు చేయించుకోవాలని తెలియజేసారు. 2025-26 వ సంవత్సరపు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం రెండవ విడత అక్టోబర్ నెలలో ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని ఈ కేవైసీ మరియు ఎన్ పి సి ఐచేసుకొని రైతులు ఆధార్ అకౌంట్ నెంబర్ మొబైల్ నెంబర్ తమ ఖాతాలకు లింక్ చేయించుకోవాలని తెలియజేసారు. రేపటి నెలలో వ్యవసాయ యంత్రీకరణ పరికరాలను, డ్రోన్ స్ప్రేయర్ లను, మినీ ట్రాక్టర్ లను ప్రభుత్వం సబ్సిడీ పైన విడుదల చేస్తున్నదని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్రీమతి మల్లీశ్వరి గారు మాట్లాడుతూ కొన్ని గ్రామముల రైతులకు మొక్క జొన్న విత్తే పరికరాలను, రబి సీజన్లో గ్రూప్ కింద రైతులకు ఉచితంగా ఉద్దులు, మొక్కజొన్న విత్తనాలను సరఫరా చేస్తామని తెలియజేసారు ఆ తరువాత మొక్క జొన్న విత్తే పరికరం ప్రదర్శించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయధికారి శ్యాం సుందర్, గ్రామ ఉద్యాన సహాయకురాలు విజయశాంతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారి సశక్ పరివార్ అభియాన్ హెల్త్ కేర్ సేవలు ఎంతో ఉపయోగం

## భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టంబర్ 17 యువతరం న్యూస్ : మహిళల ఆరోగ్యసేవల కోసమే హెల్త్ కేర్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని, అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రతిమండలం లో హెల్త్ కేర్ క్యాంప్ లు నిర్వహించేలా కృషి చేస్తామని ఆళ్లగడ్డ టిడిపి యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా మహిళల కోసం కొత్తగా ఏర్పాటు చేసిన స్వస్త్ నారి సశ క్ పరివార్ అభియాన్ హెల్త్ కేర్ క్యాంప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ హెల్త్ కేర్ సెంటర్ క్యాంపు పెట్టడం పట్టణ ప్రజలకు చాలా ఉపయోగకరమని అన్నారు. అలాగే డాక్టర్లకు ఏ అవసరం ఉన్నా ఆళ్లగడ్డ డాక్టర్లే కాదు ఎక్కడి వారైనా సరే ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. హాస్పిటల్ కి సంబంధించి పరికరాలు ఏమైనా కావాలంటే మా దృష్టికి తీసుకొని వస్తే సంబంధిత మంత్రులతో మన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడి తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సుజాత, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాసల్గొన్నారు.

# ఘనంగా ఏకాదశి పూజలు





పామిడి సెప్టెంబరు 17 యువతరం న్యూస్: పట్టణంలోని రంగసుభే ఫిర్కా భగవాన్ దాస్ విఠోబ స్వామి దేవాలయం, అనంత గజ గరుధ లక్ష్మినారాయణస్వామి(తగ్గుదేవాలయం) ఆలయాలలో బుధవారం సర్వ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా అర్చకులు సతీ సమేతంగా స్వాముల వారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు చేపట్టారు. అమ్మవార్లు, అయ్యవార్ల మూలవిరార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టి భక్తి గీతాలాపన చేశారు. విఠోబస్వామి దేవాలయంలో దండి భజనలతో రుక్మిణి సమేత విఠోబ స్వామి ఉత్సవ మూర్తులను ప్రాకారోత్సవం నిర్వహించారు. గోవింద నామ స్మరణ లతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంచిపె ట్టారు.

# పరిశుభ్రత ఎంతో అవసరం

## జడ్పీ సీఈఓ శివశంకర్



పామిడి సెప్టెంబర్ 17యువతరం న్యూస్:ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసర మని జడ్పీ సీఈఓ శివశంకర్ పేర్కొన్నారు. మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఇంటింటి చెత్త సేకరను పర్యవేక్షించారు. చెత్త సేకరణ, సచివాలయ సిబ్బంది పని తీరుపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతిరోజూ ఇంటింటికి వెళ్లి చెత్తను కచ్చితంగా సేకరించాలన్నారు. పంచాయతీ అదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ తేజోత్స్న, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి



పామిడి సెప్టెంబరు 17 యువతరం న్యూస్: పట్టణంలోని 44వ జాతీయ రహదారి పక్కన నడుచుకుంటూ వెళ్తున్న ఓ గుర్తుతెలియని మహిళ(45)ను గుర్తు తెలియని వాహనం బుధవారం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు... స్థానిక ఓల్డ్ ఫుడ్డీ రెస్టారెంట్ ఎదురుగా అనంతపురం నుంచి గుత్తి వైపునకు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఆ మహిళను ఢీ కొట్టి వెళ్లడంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. మతిస్థిమితం లేకుండా ఓ మహిళ జాతీయ రహదారిపై తిరుగుతూ ఉంటుందని, మృతురాలు ఆమెనా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. ముఖంతో గుర్తు పట్టని విధంగా చిద్రంగా కావడంతో సంఘటనా స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించి ఎంపీడీఓ తేజోత్స్న సమక్షంలో పంచనామా నిర్వహించి అంత్యక్రియలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పోలీ సులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్





పామిడి సెప్టెంబరు 17 యువతరం న్యూస్: ఆరోగ్యమే మహాభాగ్యమని ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధి కారి డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలోని పీహెచ్ సీలో బుధవారం స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు ఆరోగ్యము, విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 16వ తేదీ వరకూ అన్ని అంగన్వాడీ కేంద్రాలు, సబ్ సెంటర్లలో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేపట్టడం, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తామన్నారు. అన్ని రకాల హెల్త్చకప్ కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మినారాయణమ్మ, సీహెచ్ తులసమ్మ, హెల్త్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు సంఘటితం కావాలి

## ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కో ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి





పామిడి సెప్టెంబరు 17 యువతరం న్యూస్: రాష్ట్రంలోని దివ్యాంగులు సంఘటితం కావాలని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కో ఆర్డినేటర్ హరినాథెడ్డి పేర్కొ న్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షర్మిల, పోలీసు స్టేషన్లో సీఐ యుగంధర్ బుధవారం దివ్యాంగుల హక్కుల చట్టం 2016 తెలుగు అనువాదం పుస్తకాన్ని వారితో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... దివ్యాంగుల పట్ల చాలాచోట్ల అనేక దాడులు, దౌర్జన్యాలు, మహిళా విక లాంగుల పట్ల ఆత్యాచారయత్నంకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దివ్యాంగుల బాధితుల పట్ల శ్రద్ధ వహించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాకే ఆంజనే యులు, మహిళ అధ్యక్షురాలు వడ్డే లక్ష్మిదేవి, మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి, మైనార్టీ నాయకుడు రసూల్, మండల అధ్యక్షుడు కేశవాచారి, ఉపాధ్యాక్షుడు సర్వేష్, శివన్న, నరసింహులు, ప్రకాష్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

## ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు



పామిడి సెప్టెంబరు 17 యువతరం న్యూస్: రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం సమస్యల సేకరణ-సభ్యత్వం స్వీకరణ కార్యక్రమంలో భాగంగా పాళ్యంలో పలువురికి సభ్యత్వం అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఆర్జిత సెలవుల నగదు బకాయిలు చెల్లించాలన్నారు. డీఏలు విడుదల చేయాలన్నారు. పీఆర్సీ ఆలస్యం అవుతున్నందున తక్షణమే ఐఆర్ 30శాతం ప్రకటించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల ఖాళీలను జూన్, జులై, ఆగస్టులో పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య అనుగుణంగా క్లస్టర్లో ఉన్న ఉపాధ్యాయులకు శాశ్విత ప్రాతిపదికన స్థానాలను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా నాయ కులు నాగభూషణం, పామిడి మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు నర్సింహారెడ్డి, వాసుదేవ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత-ఎంపీడీవో



కోడుమూరు సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని కోడుమూరు ఎంపీడీవో ఏ.సీ .రాముడు తెలియజేశారు. బుధవారం నాడు కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో పర్యటిస్తూ ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. మరియు ఐవీఆర్ఎస్ కాల్స్ ఏ విధంగా అటెండ్ చేయాలి అనేటువంటి కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కలిగిస్తూ పంచాయతీ సెక్రెటరీ మరియు హరిత రాయబారులకు వారికి కూడా సూచనలు ఇచ్చేసి గ్రామం శుభ్రంగా ఉంచుకొనుటకు ప్రజలు సహకరించాలని కోరుతూ ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తూ గ్రామంలో సందర్శించారు. అదేవిధంగా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు కూడా సందర్శించి షెడ్యూల్ త్వరగా ఫంక్షన్లోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శి గారికి ఎంపీడీవో రాముడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎంపీడీవో ఏసీ రాముడు, హరిత రాయబారులు, గోరంట్ల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధాశ్రమం ఆరవ వార్షికోత్సవం





ఎర్రగుంట్ల సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామంలో ఉన్న ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధాశ్రమం ఆరవ వార్షికోత్సవాన్ని ఎద్దుల నాగేంద్ర ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రగుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషపాణి, జిల్లా ఎన్జీవోలు పాల్గొన్నారు. అనాధలను అక్కున చేర్చుకొని, వారి కోసం చివరి వరకు సేవలందిస్తున్న ఆశ్రమ నిర్వాహకుడు ఎద్దుల నాగేంద్ర సేవలు ప్రశంసనీయమని అతిథులు అభినందించారు. మున్సిపల్ కమిషనర్ శేషపాణి మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలను తాను మొదటిసారి చూస్తున్నానని, తన వంతుగా సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి సహకరించిన దాతలు, జిల్లాలో సేవలందిస్తున్న ఎన్జీవోలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# అసంఘటిత రంగ కార్మికులకు పరిహారం అందించాలని ఎఐటియుసి డిమాండ్





యర్రగుంట్ల సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాలు, అనారోగ్యాలతో ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి కుటుంబాలను ప్రభుత్వం "చంద్రన్న బీమా" ద్వారా ఆదుకోవాలని ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మృతి చెందిన వారికి రూ.10 లక్షలు, అనారోగ్యంతో మృతి చెందిన వారికి రూ.4 లక్షలు పరిహారం అందించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాకె. రాధాకృష్ణ, మండల కార్యదర్శి నాదెండ్ల కాశిమ్ పీరా, అల్లగడ్డ సురేష్, సాకె. రామాంజనేయులు, ఎ. శ్రీనివాసులు, యస్. బాబయ్య హుసేన్, మహేష్, టి. గురప్ప, యం. ఆంజనేయులు, జి. లక్ష్మినారాయణరెడ్డి, ఎన్. వి. రమణారెడ్డి, ఎన్. హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి





కర్నూలు క్రైమ్ సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: విశ్వకర్మను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు పేర్కోన్నారు. సెప్టెంబర్ 17 న విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వకర్మ చిత్ర పటానికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు మాట్లాడుతూ...కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చనే శక్తివంతమైన సందేశాన్ని విశ్వకర్మ ద్వారా మనం నేర్చుకోవచ్చున్నారు. విశ్వకర్మ జయంతి సంధర్భంగా శిల్పకారులు , కళాకారులందరూ విశ్వకర్మను తమ ప్రేరణగా భావించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. వివిధ వృత్తులలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరి వెనుక ఉన్న ప్రేరణే విశ్వకర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలతో పాటు ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, ఆర్ ఐలు జావేద్, నారాయణ, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆధార్ సేవ సెంటర్లను ఓపెనింగ్



జి మాడుగుల సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: జనసేన పార్టీ జి.మాడుగుల మండల నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఆధార్ సెంటర్ పెట్టడం జరిగింది. యూనియన్ బ్యాంకు పక్కన సహకార బ్యాంకు ప్రాంగణంలో .మారుమూల గ్రామాల నుండి. జనాలు వచ్చి ఇబ్బందులకు గురివుతున్నారని జనసేన పార్టీ నాయకులు గమనించి ఆధార్ సెంటర్ పెట్టించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలందరూ ఆధార్ సేవలను వినియోగించుకోవాలని జనసేన మండల బూత్ కన్వీనర్ కొర్ర భాను ప్రసాద్ కోరారు. ఇప్పటికే ఆధార్ సేవలు మారుమూల ప్రాంతాలకు అందుబాటులేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గడుతురు, వంతల, పెద్దలోచలి, వంజరి, పాలమామిడి, పంచాయితీల ప్రజలు ఆధార్ సేవల అందుబాటు లేక మద్ది గారు ప్రాంతాల నుంచి ప్రజలు జి మాడుగులో ఆధార్ సేవలు నిమిత్తం ఫింగర్ అప్డేట్, ఆధార్ కార్డులో ఫోన్ నెంబర్ లింక్ చిన్నపిల్లలకు కొత్త ఆధార్ కార్డులు తీపించాలని, ప్రజలు వచ్చి ఆధార్ సేవలు అందుబాటులో నిరాశతో ప్రజలు ఈ తిరిగి వెళ్ళిపోవటం జరుగుతుందని. జనసేన నాయకులు ప్రజల గోడును గ్రహించి ఈ ఆధార్ సెంటర్ సేవను ప్రజలకు అందుబాటులో ఉండేలా పెట్టడం జరిగినది.అని జనసేన పార్టీ మండల బూత్ కన్వీనర్ కొర్ర భాను ప్రసాద్ అన్నారు. ఈ ఈ సదా అవకాశం ప్రజలు వినియోగించుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్. తల్లే త్రిమూర్తులు. జనసేన మండల అధ్యక్షులు మాసడి.భీమన్నా.జనసేన మండల కన్వీనర్.కొర్రా భానుప్రసాద్. సీనియర్ నాయకులు. అర్జున్. జనసైనికులు పాల్గొన్నారు.

## 19న 'ఎల్ఆర్ఎస్' పథకంపై మేళాలు
### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు మున్సిపాలిటీ సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్.ఆర్.ఎస్.) పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 19న (శుక్రవారం) ఎల్.ఆర్.ఎస్. మేళాలు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, దరఖాస్తుదారులు పాల్గొని తమ సందేహాలను అధికారులతో నేరుగా చర్చించి నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా దరఖాస్తు అర్హతలు, ప్రోత్సాహకాలు, ప్రయోజనాలు, నష్టాలపై పూర్తి అవగాహన కల్పించబడుతుందన్నారు. దామోదరం సంజీవయ్య కూడలి, వై జంక్షన్, గుత్తి పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ మేళాలో పౌరులు అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం, రుసుములు , క్రమబద్ధీకరణకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని, అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణపై ఉన్న అనుమానాలు, సమస్యలు పరిష్కారం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

## కర్నూలు సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ






కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: జాతీయ కాంగ్రెస్ యువ నాయకులు రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఓట్ చోర్ - గద్దె చోడ్ కార్యక్రమంలో భాగంగా సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో బుధవారం ఉదయం, సాయంకాలం నగరం నందలి గడియారం హాస్పిటల్, పాత బస్టాండ్ సర్కిల్ ప్రాంతాలలో దొంగ ఓట్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. జిలాని భాష మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఉందని ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి. కానీ ఎన్నికలసంఘం ప్రధాని మోడీ చేతిలో బంది అయ్యింది. అన్ని వ్యవస్థలు మోడీ గుప్పెట్లో బీజేపీ కోసం పని చేస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా బీజేపీ కోసమే పనిచేస్తుంది. రాహుల్ గాంధీ ఉద్యమానికి సంఘీభావంగా ఈ కార్యక్రమం చేపట్టడం అయినదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఖాద్రి పాషా, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సి. బజారన్న, ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఏ. సూర్య ప్రకాష్ రెడ్డి, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు బి. సుబ్రహ్మణ్యం, డబ్బ్యా సత్యరాజు, జోసఫ్ నోయల్, దస్తగిరి వార్డు ఇన్చార్జులు కేశవరెడ్డి, హుస్సేన్ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

## వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి ఎస్సి సెల్ కార్యనిర్వాహక సమావేశం



కర్నూల్ విద్య సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: ఈనెల 25న గురువారం రోజున జరిగే వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ కార్యనిర్వాహక సమావేశానికి కర్నూలు జిల్లా లోని గ్రామస్థాయి మండల స్థాయి నియోజవర్గ స్థాయి ఎస్ సి. లు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నంద్యాల కర్నూలు జిల్లా ఎస్ సి. సెల్ ఇంచార్జ్ ఉప్పల యోబు మరియు నంద్యాల జిల్లా ఎస్ సి. సెల్ అధ్యక్షుడు తిరుపతయ్య కర్నూలు జిల్లా ఎస్ సి. సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కోరుతూ 2029 సంవత్సరం లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైస్ జగన్మోహన్ రెడ్డి ని సీఎం చేసుకోవాలని ఎస్ సి లమంతా ఒక్కమాటపై వుండాలని పిలుపునిచ్చారు 25 వ తేదీ జరిగే ఎస్ సి. సెల్ కార్యనిర్వాహక సమావేశం పోస్టర్ ను వైఎస్ఆర్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్ వి. మోహన్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది ఈకార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి కన్నెమరకల వెంకటేష్, కర్నూలు టౌన్ ఎస్ సి. సెల్ అధ్యక్షుడు కమతం పరుశురామ్, ప్రభుదాస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, కాశపోగు శ్రీకాంత్ ఎస్సీ సెల్ కార్యదర్శి, శివ ఎస్సీ సెల్ ఎగ్జిక్యూట్ మెంబర్ , అవతారం, ,నాగప్ప, పండు,వంశీ కృష్ణ, హరిప్రసాద్, పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బీ లక్ష్మణ



పరామర్శించిన కౌతాళం మండల జనసేన నాయకులు



జనసేన పార్టీ కౌతాళం మండల నాయకులు.



జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జి వాల్మీకి బి లక్ష్మన్న తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా

మంత్రాలయంలో సెప్టెంబర్ 2 న పవన్ కళ్యాణ్ బర్త్డే కార్యక్రమాలను గ్రాండ్ సక్సెస్ చేసిన వాల్మీకి బి లక్ష్మన్న

ఇప్పటికీ ఇంకా పూర్తిగా కోలుకోకపోయినా కార్యక్రమాల్లో పాల్గొంటూనే ఉన్నాడు

మంత్రాలయం ప్రతినిధి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: మంత్రాలయం టౌన్ లో మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మణ స్వగృహంలో కలిసిన కౌతాళం మండలం జనసేన పార్టీ నాయకులు ఎర్రి స్వామి,ఉమాపతి,శివ, అయ్యప్ప జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్నను కలిసి పరామర్శించారు. లక్ష్మన్న ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న ఇటీవల జాండీస్, కడుపునొప్పితో కర్నూలు దీపక్ తేజ్ హాస్పిటల్ లో పది రోజులు అడ్మిట్ అయినాడు. సెప్టెంబర్ 2 న తన ఆరోగ్యం కూడా లెక్కచేయకుండా మరల మంత్రాలయం కొచ్చి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ బర్త్డే కార్యక్రమాలను రక్తదాన శిబిరాలను,, పవన్ కళ్యాణ్ బర్త్ డే కేక్ కట్ చేయడం, సభ కార్యక్రమాలు ఏర్పాటు చేయడము అన్ని గ్రాండ్ సక్సెస్ చేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళటు కుగాను గాను లక్ష్మణ అహర్నిశలు కృషి చేస్తున్నారని తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్న లక్ష్మన్నను జనసేన పార్టీ కౌతాళం మండల నాయకులు ప్రశంసించారు.ఇందులో జనసేన పార్టీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణతో కుటుంబాల బలోపేతం సాధ్యమవుతుంది












### ఇంచార్జి కలెక్టర్ డా. బి.నవ్య

కర్నూలు కలెక్టరేట్ సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: మహిళల ఆరోగ్య పరిరక్షణతో కుటుంబాల బలోపేతం సాధ్యమవుతుందని ఇంచార్జి కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏ క్యాంప్ లో ఉన్నటువంటి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ మాసోత్సవాలు, 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను బుధవారం ప్రారంభించడం జరిగిందన్నారు. అదే విధంగా 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను కూడా ఈరోజు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. స్త్రీ ఆరోగ్యంగా ఉండడం ఎంత ముఖ్యమైనదని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను క్యాంపెయిన్ మోడ్ లో ఈ కార్యక్రమాన్ని లాంచ్ చేయడం ద్వారా తెలియజేస్తున్నారన్నారు.మన ఇంట్లో అందరూ తిన్న తర్వాతే అమ్మ భోజనం చేయడం అప్పుడప్పుడు మనం గమనిస్తూ ఉంటామని, అది కరెక్ట్ కాదని అందరూ కలిసి భోజనం చేయాలన్నారు. అమ్మల ఆరోగ్యనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తూ అందుకు పెద్ద పీట వేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇప్పుడు మనం చూసుకుంటే మన జీవనశైలి విధానం లైఫ్ స్టైల్ మోడిఫికేషన్ ద్వారా కూడా కొంత హెల్తీగా ఉండే పరిస్థితి ఉంటుందన్నారు. ముఖ్యంగా పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి అనే విషయం పై ఎక్కువ శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుందని బ్యాలెన్స్ డైట్ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైస్ ఎక్కువ తింటామని, ప్రోటీన్ కంపోనేంట్ లు చాలా తక్కువ ఉంటుందన్నారు. పప్పులు, మిల్లెట్స్, రాగులు, సజ్జలు, కొర్రలు అలాగే పప్పు దినుసులు లాంటివి మన ఆహారంలో ఎక్కువ శాతం మనం తీసుకునే విధంగా ప్రజలలో అవగాహన వచ్చిందన్నారు. అలాగే ముడి పదార్థాలు, కార్బోహైడ్రేట్లు లాంటివి వినియోగం చేయడం తక్కువ చేసుకోవాలన్నారు. కార్బోహైడ్రేట్లు వినియోగం చేయడం వల్ల ఓబిసిటీ ప్రాబ్లం ఎక్కువ వస్తుందన్నారు. సమతుల్యమైన ఆహారాన్ని అందరూ కూడా ఇదొక లైఫ్ స్టైల్ మన జీవన శైలిలో దీన్ని ఒక భాగంగా చేసుకోవాలన్నారు. పిల్లలకి చిన్నప్పటినుంచి ఈ జీవన శైలిని అలవాటు చేయాలన్నారు. కొర్రలు, సజ్జలు తో ఆహార పదార్థాలు చేసి పిల్లలకి తినిపిస్తే మంచిగా పోషక విలువలు ఉన్న సమతుల్యమైన ఆహారం పిల్లలకి అందుతుందన్నారు. పిల్లలకి కంపల్సరీగా ప్రోటీన్ బేస్ డైట్ ఇవ్వడమనేది చాలా ముఖ్యమన్నారు. ఒత్తిడి, ఆందోళన వల్ల బిపి అనేది ఎక్కువ వస్తుందన్నారు. బిపి ద్వారా గుండె సంబంధిత సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. మహిళలలో ఎక్కువగా మెనోపాస్ టైం కి ఎముకలు బలహీనత పడి నడవడం కష్టంగా ఉండడం లాంటివి చూస్తూ ఉంటామన్నారు. వీటన్నిటిని అధిగమించడానికి మానవ జీవన శైలిలో యోగాన్ని ఒక విధానం కింద మార్చుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రోటోకాల్ ప్రకారం నేర్చుకున్న యోగా కార్యక్రమాలను ప్రతి రోజు కాసేపు చేసిన యెడల ఒత్తిడి, ఆందోళన కి సంబంధించి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. యోగ చేయడం ద్వారా చదువుకునే పిల్లల్లో ఏకాగ్రత మరియు దృష్టి పెరుగుతుందన్నారు. అదే విధంగా వాకింగ్ కూడా రోజు కి అరగంట చేసిన ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. గర్భవతుల ఆరోగ్యం మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెడతారన్నారు. టేక్ హెూమ్ రేషన్ కిట్లు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ ను వారికి అందచేస్తూ వాళ్ళ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉంటారన్నారు. టేక్ హెూమ్ రేషన్ కిట్లలో ఇచ్చే ప్రతి పదార్థం కూడా దాంట్లో పోషక విలువలు అన్నీ కూడా ప్రెగ్నెంట్ మహిళ కి అవసరమైనవన్నారు. గర్భవతులు వాటిని తినడం చాలా అవసరమని అప్పుడే కడుపులో ఉన్న బిడ్డ ఎదుగుదల బాగుంటుంది, ప్రాపర్ గా మంచి వెయిట్ తో బేబీ డెలివరీ జరుగుతుందన్నారు. పోషణ్ మాహ్ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నెల రోజులు వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు) స్క్రీనింగ్ ప్రోగ్రాం కూడా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక మహిళ కూడా స్క్రీనింగ్ పరీక్షలను చేయించుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ మహిళలకి సూచించారు. రొమ్ము క్యాన్సర్ గానీ యుటరస్ క్యాన్సర్ గానీ ఇది మహిళల్లో ఎక్కువ ఉంటాయి కాబట్టి అప్పుడప్పుడు చెకప్ చేయించుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ మహిళలకి సూచించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్న పిల్లలకి అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. అక్కడే ఏర్పాటు చేసిన అంగన్వాడి స్టాల్ ను పరిశీలించారు. స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధించిన వాటిని బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలను ఇంచార్జి కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారులు రామనాథం, డా.నరేష్, ఐసిడిఎస్.పిడి విజయ, డి ఎం హెచ్ ఓ, డా. శాంతి కళా, డి సి హెచ్ ఎస్ డా.జాఫ్రుల్లా, డి ఐ ఓ డా.నాగప్రసాద్, కార్పొరేటర్ పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు ఇబ్బంది లేకుండా వెండర్ జోన్లు
### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు మున్సిపాలిటీ సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: నగరంలోని చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెండర్ జోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ వెల్లడించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..నగరపాలక సంస్థ పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో నగరంలోని 127 ప్రాంతాలను మూడు జోన్లుగా విభజించిన తీర్మానాన్ని కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా అశోక్‌నగర్‌లో 40, బిర్లా కాంపౌండ్‌లో 10 షాపుల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. పీఎం స్వానిధి పథకానికి సంబంధించి కొత్త మార్గదర్శకాల ప్రకారం రుణ పరిమితిని పెంచినట్లు తెలిపారు. తొలి విడత రూ.10 వేలను రూ.15 వేలుగా, రెండో విడత రూ.20 వేలను రూ.25 వేలుగా పెంచారని, మూడో విడత రూ.50 వేలు యథావిధిగా కొనసాగుతుందని వివరించారు. వెండర్ జోన్లలో కొత్త షాపుల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం బాలా భవన్‌లోని మెప్మా కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ పరమేష్, సిఎంఎం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్వేచ్ఛకై పోరాడిన పెరియార్ రామస్వామి



కర్నూలు టౌన్ సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: మహిళల స్వేచ్ఛ, హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఉద్యమకారుడు పెరియార్ రామస్వామి అని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అన్నారు. కర్నూలు నందలి మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశంలో పెరియార్ రామస్వామి 146 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ పెరియార్ రామస్వామి భార్య నాగమ్మాయి, మరియు సోదరి బాలంబల్ లు సారా ఉద్యమంలో ముందుండి పోరాడారని, మహిళలను కూడా ఉద్యమంలో భాగస్వామ్యం చేస్తూ పెరియార్ ప్రోత్సహించే వారని ఆమె అన్నారు. మహిళా ఐక్య వేదిక మహిళలందరూ పెరియార్ ఆలోచన విధానముతో ముందుకు వెళుతున్నట్లు ఆమె తెలిపారు. మహిళా ఐక్య వేదిక మరింత ఉత్సాహంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలపై గళం విప్పాలని ఆమె అన్నారు. అనంతరం కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాలలో ఉన్నటువంటి మహిళా ఐక్య వేదిక అన్ని కమిటీలను రద్దు చేయడం జరిగింది. త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేసి మహిళా ఐక్య వేదిక ను బలోపేతం చేసి ప్రజా పోరాటాలకు సిద్ధం కానున్నట్లు ఆమె ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళా ఐక్య వేదిక ఉమ్మడి జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యువతరం న్యూస్ The Voice of youth
గురువారం-18-09-2025

# మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులపై మున్సిపల్ కమిషనర్ వేధింపులు ఆపాలి




సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్ నరసింహులు డిమాండ్

కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు సచివాలయ ఉద్యోగులపై మున్సిపల్ కమిషనర్ వేధింపులు ఆపాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్ నరసింహులు నగర అధ్యక్షులు వై నగేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్ నరసింహులు మాట్లాడుతూ కర్నూల్ నగరము చాలా పెద్ద నగరం కార్పొరేషన్ అయిన నాటి నుండి శివారు ప్రాంతాల్లో కొత్త కాలనీలు పెరిగి నగర జనాభా విపరీతంగా పెరిగి ఆరు లక్షల నుండి 8 లక్షల వరకు జనాభా పెరిగి మున్సిపల్ అధికారులకు పెను సవాలుగా మారింది. గత పదిసంవత్సరాలుగా కొత్తగా మున్సిపల్ సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందింది. ఉన్న పాత సిబ్బందితోనే పనిచేయించాలంటే మున్సిపల్ అధికారులకు సచివాలయ ఉద్యోగులకు సవాల్ గా మారింది పాత సిబ్బందిలో కూడా కొంతమంది వైపరీత్యా రిటైర్ అయ్యారు వారి స్థానంలో కొత్తవారిని తీసుకోలేదు కొంతమంది అనారోగ్యం చేత మరణించారు వారి స్థానంలో కూడా కొత్తవారిని నియమించలేదు. అనారోగ్యంతో చనిపోయిన వారి స్థానంలో రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో కొత్త సిబ్బందిని నియమించాలి. స్వచ్ఛభారత్ స్వచ్ఛ నగరం అంటూ ప్రకటనలకు మాత్రమే పరిమితం అయితే స్వచ్ఛ నగరం అయిపోదు కొత్తగా కార్పొరేషన్ కు తగినంత మంది సిబ్బందిని తీసుకొని పనిచేయించడం ద్వారా స్వచ్ఛ నగరం ఏర్పడుతుంది. కాంట్రాక్టు పద్ధతిలో గతంలో వైసిపి ప్రభుత్వం తీసుకున్న కార్మికులను తొలగించి వారి స్థానంలో తెలుగుదేశం వారి తరపు కార్మికులను నియమించడం వలన పాత కార్మికులు నష్టపోయి వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి తప్ప నగరానికి ఒరిగిందేమీ లేదు రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం ఆటలాడుతున్నారు. తప్పకొత్తసిబ్బందినినియమించడంలో వారికి చేతకావడం లేదు దీని కారణంగా మున్సిపల్ ఉద్యోగులు సచివాలయ ఉద్యోగులు వర్కర్స్ లేకపోవడం వలన అన్ని కాలనీలలో శానిటేషన్ పనులు పూర్తి చేయలేక మానసికవేదనకుగురిఅవుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా పనులు చేయించిన పనులు పూర్తి కాకపోవడంతో మున్సిపల్ కమిషనర్ ఉద్యోగులపైన ఒత్తిడి పెంచి ఎలాగైనా పనులు పూర్తి చేయాలని మానసిక వేదనకు గురి చేస్తూ ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ ఆర్డర్స్ ఇవ్వడం చాలా దుర్మార్గం అన్నారు. ఉద్యోగుల పైన వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. కర్నూల్ నగర ప్రజల పైన ఇంటి పన్నుల భారాలు వేస్తూ ప్రతి సంవత్సరం 15 శాతం ఇంటిపన్ను పెంచి వందలాది కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. వసూలు చేసిన డబ్బులను బాగున్న రోడ్లపై రోడ్లు వేయించడం బాగున్నా రోడ్డు డివైడర్లను పగలగొట్టి కొత్తగా వేయించడం ఈ విధంగా ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లు ఇచ్చే కమిషన్ల కోసం దుర్వినియోగం చేస్తున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా మున్సిపల్ కార్పొరేషన్ లో కొత్త సిబ్బందిని నియమించి కర్నూల్ నగరాన్ని స్వచ్ఛ నగరంగా చేయాలని మున్సిపల్ ఉద్యోగులపై ఒత్తిడిని తగ్గించాలని వారు కోరారు.

# నెట్ బాల్ పోటీలో గార్గేయపురం జిల్లా పరిషత్ పాఠశాల ప్రతిభ



కర్నూల్ క్రీడలు సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: గార్గేయపురం జిల్లా పరిషత్ పాఠశాల నెట్ బాల్ ఎంపిక పోటీలో చక్కటి ప్రతిభ కాంక్బారచి రాష్ట్ర పోటీలు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాముడు మాట్లాడుతూ జిల్లాస్థాయి అండర్ 14 అండర్ 17 బాల బాలికల నెట్ బాల్ పోటీలలో జడ్పీ హెచ్ ఎస్ గార్గేపురం క్రీడాకారులు ఉత్తమ ప్రతి ఒక్కరిపరిచి కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలియజేశారు అండర్ 17 బాలికల విభాగంలో ఆర్ శిరోమణి ఆర్ అనన్య అదేవిధంగా బాలుర విభాగంలో చాణిక్య వరప్రసాద్ ఆనంద్ రాజ్ లు మరియు అండర్ 14 బాలుర విభాగంలో తవరక్ అలీ బాలికల విభాగంలో ఆర్ లిల్లీ కర్నూలు జిల్లా నెట్ బాల్ జట్టుకు ఎంపిక అయ్యారని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గార్గేపురం లో ఏర్పాటుచేసిన క్రీడాకారుల అభినందన సభలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల వెంకటరాముడు పాల్గొని రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాముడు మాట్లాడుతూ జిల్లాస్థాయి అండర్ 14 అండర్ 17 బాల బాలికల నెట్ బాల్ పోటీలలో జడ్పీ హెచ్ ఎస్, గార్గేపురం క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ తో కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలియజేశారు. జరగబోయే 69వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్ విజయకుమార్ రాజశేఖర్ లు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వినోద వసతుల అభివృద్ధికి చర్యలు

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూల్ మున్సిపాలిటీ సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: నగరంలోని ప్రజలకు మెరుగైన వినోద సౌకర్యాలు, ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన జొహరపురం రోడ్డులోని ఇండోర్ స్టేడియం, టెన్నిస్ కోర్టు, సి %ఒ% డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, అక్కడే ఉన్న మున్సిపల్ పార్క్‌ను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ఇండోర్ స్టేడియం చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం పూట వ్యాయామం, వినోదం కోసం వచ్చే ప్రజలు సౌకర్యంగా ఉపయోగించుకునేలా శుభ్రత పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, నగరంలో పెరుగుతున్న నిర్మాణ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి పర్యావరణానికి భారం కాకుండా చూసుకోవాలని కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పార్కులను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే కాకుండా, పిల్లలు, మహిళలు, వృద్ధులు అందరూ సౌకర్యవంతంగా వినియోగించుకునేలా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని, ప్రతి పౌరుడు ఈ సదుపాయాలను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తే నగరం మరింత అందంగా, ఆధునికంగా తీర్చిదిద్దబడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని వినోద సౌకర్యాల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో "స్వస్త్ నారి - శశక్త్ పరివార్ అభియాన్"






కర్నూలు వైద్యం సెప్టెంబర్ 17 యువతరం న్యూస్ : ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో "స్వస్త్ నారి - శశక్త్ పరివార్ అభియాన్ అవగాహన కార్యక్రమం లో మహిళల ఆరోగ్య సంరక్షణను మరింత బలోపేతం చేయడం, కుటుంబ సుభిక్షానికి పునాది వేయడం లక్ష్యంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గైనకాలజీ విభాగం ఆధ్వర్యంలో "స్వస్త్ నారి-శశక్త్ పరివార్ అభియాన్ అవగాహన కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రత్యేక కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిరంతరాయంగా కొనసాగనుంది అని అన్నారు. మహిళ ఆరోగ్యమే కుటుంబ బలం. ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే, ఆమె కుటుంబం సంతోషంగా ఉంటుంది. కుటుంబం సంతోషంగా ఉంటే సమాజం శక్తివంతమవుతుంది. అందుకే మహిళల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళలు అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలి అని పిలుపునిచ్చారు. అవగాహన కార్యక్రమం ప్రత్యేకతలు. గైనిక్ విభాగాధిపతులు వివరించిన ప్రకారం, ఈ కార్యక్రమం కింద పలు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. అనీమియా నివారణ : రక్తహీనత సమస్యలపై పరీక్షలు, సలహాలు.గర్భధారణలో జాగ్రత్తలు : తల్లీబిడ్డ ఆరోగ్యానికి సంబంధించిన వైద్య సూచనలు. ప్రసూతి అనంతర సంరక్షణ : మహిళలు ప్రసవానంతరం అనుసరించాల్సిన పద్ధతులు. స్త్రీ రోగాలపై అవగాహన : నిపుణ వైద్యులచే సదస్సులు, చర్చలు. ఈ కార్యక్రమం ద్వారా పెద్ద సంఖ్యలో మహిళలు లబ్ధి పొందే అవకాశముందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి ఆసుపత్రిలో వైద్య సేవలు పొందే గర్భిణీ స్త్రీలు, యువతులు, వృద్ధ మహిళలకు ఈ అవగాహన శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని అన్నారు. మహిళలందరికీ పిలుపు ఈ కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని, ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, ప్రసూతి అనంతర మహిళలు, యువతులు తప్పక పాల్గొని లబ్ధి పొందాలని అని అన్నారు. కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డిఎంఈ %ఒ% ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ మాట్లాడుతూ: ు "స్వస్త్ నారి - శశక్త్ పరివార్ అభియాన్ ద్వారా మహిళల ఆరోగ్యం కాపాడితే, అది సమాజం మొత్తానికి శక్తివంతమైన పునాది వేస్తుంది" అని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అలాగే, మహిళలు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటిస్తే కుటుంబంలో వైద్య సమస్యలు తగ్గుతాయని, ఆర్థిక భారాన్ని కూడా తగ్గించుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి కె ఎం సి వైస్ ప్రిన్సిపాల్, డా.హరి చరణ్, జనరల్ సర్జరీ విభాగపు వైద్యులు, డా.మాధవి శ్యామల, పెథాలజీ హెచ్ ఓ డి డా.బాలేశ్వరి, గైనిక్ హెచ్ ఓ డి, డా.సావిత్రి, వైద్యులు ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు వేడుకలు

కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు గర్భిణీలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

కోసిగి ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థుల సమక్షంలో ప్రధాని పుట్టినరోజు వేడుకలు

మంత్రాలయం బిజెపి కన్వీనర్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు





కోసిగి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్:- ప్రపంచ దేశాలు మెచ్చుకోదగ్గ నేత ప్రధాని నరేంద్ర మోడీ అని మంత్రాలయం బిజెపి కన్వీనర్ ఎన్.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు... బుధవారం కోసిగిలో బిజెపి మండల అధ్యక్షులు వీరారెడ్డి , మానస మెడికల్ షాప్ బసవరాజు, రమేష్ ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి 75వ పుట్టినరోజు వేడుకలు కోసిగిలో ఘనంగా నిర్వహించారు...ముందుగా కోసిగి రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.... అనంతరం కోసిగిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు, బాలింతలకు, రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు....అలాగే కోసిగిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు... ఈ సందర్భంగా మంత్రాలయం బిజెపి కన్వీనర్ ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశాన్ని ప్రపంచ దేశాలకు తలెత్తుకునేలా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో వ్యాక్సిన్ కనిపెట్టి వేరే దేశాలకు అందించిన ఘనత మన దేశానికే దక్కుతుందని ప్రధాని నరేంద్ర మోది కే సాధ్యమైందన్నారు...వికాసిత్ భారత్ లో భాగంగా 2047 సంవత్సరానికి భారతదేశము అగ్ర దేశాలకు దీటుగా భారతదేశాన్ని తయారు చేయాలని సంకల్పం ప్రధాని మోడీ చేపట్టారన్నారు.... ఈ కార్యక్రమంలో మంత్రాలయం బిజెపి కో కన్వీనర్ ఈరన్న బిజెపి నాయకులు దర్గా మహబూబ్ బాషా, గిరీష్, లక్ష్మన్న, నాగరాజు తదితరులు ఉన్నారు.

# శెట్టివారిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

రైతులు అవసరం మేరకే ,సూచించిన మేరకే యూరియాను వాడుకోవాలి






ముద్దనూరు సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: ముద్దనూరు మండలంలోని శెట్టివారిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమములో ఎడి ఏ కె.రామ మోహన్ రెడ్డి పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సంధర్భంగా ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ..రైతులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అన్నారు.అవసరం మేరకే యూరియాను పంటలకు వాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క రైతు సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేసుకుని ఈకేవైసి పూర్తి చేసుకోవాలి అన్నారు.జిప్సం రైతులకు అందుబాటులో ఉంది అన్నారు. కావాల్సిన రైతులు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.మొక్కజొన్న పంటను పరిశీలించి పంట సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు.రైతులు ఏవైనా ఎరువులు,విత్తనాలు పురుగుమందులు కొన్నప్పుడు తప్పనిసరిగా నగదు బిల్లు తీసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటియం ఐ.రవికుమార్ రెడ్డి, విఎచ్ ఏ శిరీష పకృతి వ్యవసాయ సిబ్బంది రామ సుధ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 24 నుండి 26 వరకు తపాలా జీవిత బీమా మెగా మేళ



జమ్మలమడుగు సెప్టెంబర్ 17 యువతరం న్యూస్:జమ్మలమడుగు ఐపిఓ ఉపేందర్ నాయక్ జమ్మల మడుగు సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటు వంటి అన్ని సబ్ పోస్ట్ ఆఫీస్ ,బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లలో తపాల జీవిత బీమా మెగామేళ సెప్టెంబర్ 24 నుండి 26 తారీకు వరకు నిర్వహించ బడునని జమ్మలమడుగు సబ్ డివిజనల్ అధికారి ఉపేంద్ర నాయక్ పత్రిక ముఖంగా తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తపాల జీవిత బీమా నేటి భవిష్యత్తుకు ధీమాగా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోపరచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో జమ్మలమడుగు మెయిల్ ఓవర్సీస్ జియాకర్ అన్ని బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో బి పి ఎం లు ఏబీపీ ఎం లు గ్రామీణ తపాల జీవిత బీమా సేవలు సద్వినియోపరచుకోవాలని తెలియజేశారు.

# స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము







పులివెందుల సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సందర్భంగా ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ.. దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బొదకాలు, మెదడువాపు వ్యాది వ్యాధులు వస్తాయి కావున ప్రజలు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని,ఈ కార్యక్రమములో కంటి పరీక్షలు,గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు,దంత పరీక్షలు,చిన్న పిల్లలకు పరీక్షలు,నిర్వహించారు అని డాక్టర్ బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమములో సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య, ఉప ఆరోగ్య విద్యాధికారి మల్లయ్య, ఐ.సి.టి.సి. కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయండి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్




కడప ప్రతినిధి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, ఈ డీఎస్సీలో జరిగినన్ని గందరగోళం ఏ డీఎస్సీలో జరగలేదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ విమర్శించారు. బుధవారం నాడు కడపలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. డీఎస్సీ అభ్యర్థులు అనుమానాలను రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఓపెన్లో సెలెక్ట్ అయిన రిజర్వేషన్ అభ్యర్థికి ఓపెన్లో ఇవ్వకుండా రిజర్వేషన్లో పోస్టు ఇచ్చి సామాజిక న్యాయాన్ని నీరుగార్చే కుట్ర జరుగుతోందని అన్నారు. రిజర్వేషన్లో పోస్ట్ ఇవ్వాల్సిన అభ్యర్థులకు బదులుగా స్పోర్ట్స్, పిహెచ్సి, మాజీ సైనికులకు ఇస్తున్నారని అన్నారు. మొత్తం డీఎస్సీ పరీక్షల నిర్వహణ దగ్గర నుంచే గందరగోళం ఉందని తెలిపారు. జిల్లాలకు కులాల వారిగా కటాఫ్ బహిరంగంగా ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. కాల్ లేటర్ ఇచ్చి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి తర్వాత ఎందుకు పోస్ట్ ఇవ్వడం లేదో చెప్పాలని కోరారు. నవోదయలో చదివిన వారికి పోస్ట్ ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ప్రైవేట్ కోచింగ్ నిర్వహిస్తున్న ఎస్సీఈఆర్టీ సభ్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో ఫేక్ సర్టిఫికెట్ల పై ప్రత్యేక నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులు అనుమానాలను నివృత్తి చేయాలని, అవినీతికి తావులేకుండా చూడాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేసి వారి గందరగోళానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.సమావేశంలో నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి సిఐటియు డిమాండ్



జమ్మలమడుగు సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: జమ్మలమడుగు రాజీవ్ కాలనీలో సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం జమ్మలమడుగు సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు జి. ఏసుదాసు. దాసరి. విజయ్. మాట్లాడుతూ.. ప్రధానంగా జమ్మలమడుగులోని లేబర్ ఆఫీసును. ప్రొద్దుటూరుకు తరలించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు స్పందించి జమ్మలమడుగులో లేబర్ ఆఫీస్ ను ఏర్పాటు చేసి కార్మికుల శ్రమను గుర్తించి, కార్మికులు పనిచేస్తున్న ప్రదేశాలలో జరుగుతున్న శ్రమ దోపిడీని గుర్తించి అధికారులు అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, భవన నిర్మాణ కార్మికులను గుర్తించి వారికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. నీటిపై రాతల్లాంటి మాటలు కాకుండా భవన నిర్మాణ కార్మికులకు ఒక స్పష్టమైన హామీ కూటమి ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ప్రతి మండలంలో లేబర్ క్యాంపియన్ పెట్టి ప్రతి కార్మికుడికి లేబర్ కార్డును ఇవ్వాలన్నారు. రాష్ట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నిర్మాణ కార్మికులకు అందేలా చూడాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు సమాజ నిర్మాణానికి వెన్నెముకలాంటివారు, ఎండ వాన గాలి తేడా లేకుండా శ్రమించి ప్రజలకు అవసరమైన గృహాలు రహదారులు ప్రాజెక్టులు ఇలా అనేకమైన నిర్మాణలు కార్మిక వర్గం వారి రక్తాన్ని శ్రమగా ధారపోసి దేశ రాష్ట్రాల నిర్మాణంలో భాగమవుతున్న నిర్మాణ కార్మికులకు ఈరోజుటికీ సొంత ఇల్లు లేని కార్మికులను చూస్తున్నాము. ఇండ్లు లేని నిర్మాణ కార్మికులను ప్రభుత్వం గుర్తించి వెంటనే ఇంటిని నిర్మించి ఇవ్వాలని తెలిపారు. 1996.లేబర్ ఆక్ట్ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి రాష్ట్ర లేబర్ సెస్సు బోర్డుకు వస్తున్న ఆదాయాన్ని ప్రతి నిర్మాణ కార్మికుడికి అందేలా చూడాలన్నారు. ఇటీవల కాలంలో ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు ఎదురవుతున్న సమస్యలు, ఇంటి యజమానులు భవనాల పనులు పూర్తయిన తర్వాత కార్మికులకు సంబంధిత మేస్త్రీలకు డబ్బులు చెల్లించకుండా వారి పలుకుబడిని ఉపయోగించి డబ్బులు ఎగ్గొడుతున్నారు, ఇలా పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చట్టపరమైన రాతపూర్వకంగా ఉండే నియమాలను అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను గుర్తించి వారికి కావాల్సిన పనిముట్లను సబ్సిడీ లో ఇచ్చి పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ అధ్యక్షులు. డి. భాస్కర్. కార్యదర్శి డి.శేఖర్. ట్రెజరర్ షేక్ హుస్సేన్సా. కమిటీ సభ్యులు నాగరాజు. అనంతయ్య. శేఖర్.రమణ. కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఈత పోటీల్లో సత్తా చాటిన కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 5మంది విద్యార్థులు




బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: 69వ ఆంధ్రప్రదేశ్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో జిల్లా స్థాయిలో జరిగిన ఈత పోటీలో ఎమ్.రేవంత్, డి.థామస్, రగ్బీ పోటీలో వి.ధనుంజయ, వుష(మార్షల్ ఆర్ట్స్) పోటీలలో వి.ధనుష్, వి గౌతమ్ లు మంచి ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ నారాయణ మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నిరంజన్ రెడ్డి తెలిపారు. అనంతరం పాఠశాల విద్యా కమిటి ఛైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది 5మంది విద్యార్థులను అభినందించారు.

# విజయవాడలో సీడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ తో సమావేశలొధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



డోన్ ప్రతినిధి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్:విజయవాడలోని ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ హెడ్ ఆఫీస్ నందు రాష్ట్రంలోని జిల్లాల సీడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ తో సమావేశం అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, ఈ సమావేశంలో సీడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ తో శనగల విత్తనాల సంబంధించి ధర నిర్ధారణ విషయంపై పలు సంబంధిత సీడ్స్ అధికారులతో సమావేశం కావడం జరిగింది.

# డోన్ లో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు వేడుకలు డోన్ బిజెపి నాయకుడు







డోన్ ప్రతినిధి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: దేశ ప్రజల శ్రేయస్సు,దేశ ప్రగతి కోసం అనుక్షణం అలుపెరుగని కృషి చేస్తూ అభివృద్ధి పథంలో భారత్‌ను కొత్త శిఖరాలకు తీసుకువెళ్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 న జరుపుకోవడం మన అందరికీ ఆనందదాయకమైన విషయం అందులో బాగంగా డోన్ పట్టణములో పాతబస్టాండ్ నందు బీజేపీ నాయకులు కార్యకర్తల మోడీ అభిమానుల మధ్య డోన్ పాతబస్టాండ్ నందు మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ డి.ఎస్.పి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, అనంతరం భారత ప్రధాని జన్మదినము సందర్బంగా అక్కడ ఉన్న పేదలకు మిఠాయిలు పంచుతూ అన్నదానం నిర్వహించారు,వారు మాట్లాడుతూ.......భారత ప్రధాని గా 11సంవత్సరాలనుండి బాధ్యత నిర్వహిస్తూ ప్రపంచదేశలలో భారత దేశాని అగ్రగమిగ నిలబెట్టడానికి అహర్నిశలు కష్టపడుతున్న కర్మ యోగి మోడీ అని కొనియాడారు ఈ కార్యక్రమము డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ బాషా,రూరల్ సీఐ రాకేష్ బీజేపీ నాయకులు రాజపుత్ కమలేష్, ఆర్మీ రామయ్య, ఓబీసీ నాయకులు కేసీ మద్దిలేటి, నాగార్జున,అవుకు వెంకటేశ్వర్లు, హెచ్ కె హరినాయుడు,ఉమ్మాజి రావ్,దామోదర్ నాయుడు,రామచంద్ర నాయుడు,లక్ష్మణ్, మరియు బీజేపీ నాయకులు నరేంద్ర మోడీ అభిమానులు పాల్గొన్నారు.

# మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో అనారోగ్య పీడితులకు సహాయం



రేపల్లె సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం "ముఖ్యమంత్రి సహాయ నిధి" నుండి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు 17 మంది బాధితులకు మజురైన 8,44,185 విలువైన చెక్కులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అందచేశారు. కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధర్, ఏపీపీ అనగాని శ్రీనివాసమూర్తి, గుర్రం మురహరి తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్ మరియు కరాటే పోటీల్లో జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు అభినందనలు



కర్నూల్ క్రీడలు సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో మంగళవారం జరిగినటువంటి పోటీల్లో కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్, ఎస్.ఎ.పి.క్యాంప్, కర్నూలు విద్యార్థులు వెయిట్ లిఫ్టింగ్ మరియు కరాటే పోటీల్లోపాల్గొని విజయం సాధించారు. వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంకటరెడ్డి, ఎస్.ఎం.సి చైర్మన్ ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పి. చాంద్ భాషా పి హాజరత్ వలి డి.కె.నరేష్,ఎస్. ఇంతియాజ్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. కరాటే పోటీల్లో బి.చెలి రాజ్ బి రంజిత్ ఎంపిక కావడం అభినందనీయం. పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ డి.కుమార్, ప్రధానోపాధ్యాయులు, విజేతలకు మెడల్స్ వేసి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులను ప్రోత్సహించి తగిన తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

# విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయి

**కలెక్టరేట్లో ఘనంగా విశ్వకర్మ జయంతోత్సవం**

**బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య**



నంద్యాల బ్యూరో సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: శ్రీ విరాట్ విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య మాట్లాడుతూ...విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయని కత్తి, సుత్తి, కొడవలి లాంటి చేతి వృత్తుల పరికరాలు విశ్వకర్మ తయారు చేశారని, ఎన్నో దేవతా విగ్రహాలకు రూపాన్ని ప్రపంచానికి విశ్వకర్మ ఇచ్చారన్నారు. నేడు ఆయన జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతివృత్తుల వారికి అనేక రకాల పథకాలు ప్రవేశపెడుతున్నారని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలన్నారు. చేతి వృత్తుల వారి సాంప్రదాయ హస్త కళా నైపుణ్యాల పెంపునకు, వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం తీసుకొచ్చిందన్నారు. ఇందులో చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు బ్యాంకులు కూడా ముందుకు వస్తున్నాయని ఇవన్నీ చేతివృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ముఖ్య అతిథులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుభాకర్, డోన్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఓబులేసు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లాలోని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్రీపతి శివప్రసాద్ కు మాతృ వియోగం



రేపల్లె సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ శ్రీపతి శివప్రసాద్ మాతృమూర్తి శారదాంబ బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. వారి అకాల మరణానికి చింతిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (ఎంసీఏ), రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, రేపల్లె ప్రెస్ క్లబ్ సభ్యులు, పలువురు ప్రముఖులు తమ ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నివాళి అర్పించారు.

# చింతపల్లి మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకార మహోత్సవం

**ముఖ్య అతిథి పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి.**



చింతపల్లి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవం టిడిపి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రావు అధ్యక్షతన చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త చైర్మన్ కిలో ఊర్మిళ, వైస్ చైర్మన్ రొబ్బ యశ్వంత్‌తో పాటు 14 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈశ్వరి మాట్లాడుతూ ముందుగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి జన్మదినం నాడు చైర్మన్ ప్రమాణ స్వీకారం జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు కూటమి ప్రభుత్వం సూపర్ హిట్‌గా నిలుస్తుందని అన్నారు. 2026 జనవరిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలో కూటమి విజయం సాధించి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు కొణిదెల పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి గెలుపు ఫలితాలు గిఫ్ట్‌గా అందించాలని కార్యకర్తలకు సూచించారు. గిరిజన గ్రామాలలో టిడిపి, జనసేన, బీజేపీ పార్టీలు మరింత బలపడేలా ఐకమత్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు విద్య, వైద్యం, రవాణా, రహదారి వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చింతపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రభుత్వంతోనే ఈ మార్కెట్ యార్డ్ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి, పాడేరు కోఆపరేటివ్ బ్యాంకుల చైర్మన్ గెమ్మెలి అబ్బాయి నాయుడు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు గోవిందరావు, జనసేన మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, జనసేన అరకు పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గొర్ల వీరవెంకట్, జీకే వీధి టిడిపి మండల అధ్యక్షుడు పోత్తూరు కొండబాబు, మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు, మాజీ జెడ్పీటీసీ నళినీ కృష్ణ, టిడిపి మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మయ్య, టిడిపి అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతం ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

**రేపల్లె డిపోను సందర్శించిన ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు**

**ద్వారకా తిరుమలరావుకు వినతి పత్రం అందజేస్తున్న కిషోర్ బాబు**





రేపల్లె సెప్టెంబరు 17 యువతరం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం మహిళల ఆదరణతో విజయవంతం అయిందని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకాతిరుమల రావు పేర్కొన్నారు. బుధవారం రేపల్లె ఆర్టీసీ డిపోను ఎండి తిరుమలరావు సందర్శించి డిపో, గ్యారేజీ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 15 తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన మహిళల ఉచిత బస్సు ప్రయాణం మహిళల ఆదరణతో విజయవంతమైందని ప్రవేశపెట్టిన ఐదు రకాల ఆర్టీసీ సర్వీసులలో మహిళలు 90 శాతం వరకు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఆయా డిపోల పరిధిలో ఓఆర్ కూడా గతం కన్నా 60 నుండి 65 % వరకు పెరిగిందని అన్నారు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం సజావుగా సాగుతూ విజయవంతం అయిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని డిపోలలో ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించి మెరుగైన సేవలు అందిస్తామన్నారు. దసరా పండుగ సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో ఆయా గమ్యస్థానాలకు వెళ్లేందుకు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రానున్న కొద్ది నెలల్లో కొత్తగా మరికొన్ని కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి డి సామ్రాజ్యం, ఆర్టీసీ జోనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సురేష్ కుమార్, డిపో మేనేజర్ సునీల్ కుమార్. డిపోలోని ఆయా కార్మిక సంఘాల నాయకులు గ్యారేజీ సిబ్బంది ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఎండి ద్వారకా తిరుమలరావును పూలదండలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. తొలిసారిగా రేపల్లె డిపోకు వచ్చిన ఎండి ద్వారకా తిరుమల రావుకు ఉద్యోగులు కార్మికులు యూనియన్ నాయకులు అధికారుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది.

# నిరక్షరాశులను అక్షరాస్యులుగా చేయాలి







వెల్దుర్తి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: మండల కేంద్రమైన వెల్దుర్తి లో బుధవారం ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం పై వాలంటరీ టీచర్స్ శిక్షణ కార్యక్రమం స్త్రీ శక్తి భవనం నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం డిఆర్డిఏ ఏపీఎం అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం నకు డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణరెడ్డి, మండల ఈ ఓ ఆర్ డి రవి కిషోర్, హాజరైనారు .ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వయోజన విద్యా అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి ప్రతాప్, సూపర్వైజర్ కే రమణయ్య హాజరైనారు. డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ వెల్దుర్తి మండలం నందు మొత్తం 8655 మంది మహిళలు నిరక్షరాశుల గా ఉన్నారని వారిని అక్షరాశులుగా చేయడం జరుగుతుందని చెప్పడం జరిగినది.ఈ సంవత్సరం 3610 మందిని టార్గెట్ గా తీసుకోవటం జరిగింది. ఒక వాలెంటరీ టీచర్స్ కీ 10 మంది నిరక్షరాస్యులను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వాలంటరీ టీచర్స్ కు మీ గ్రామాలలో మీకు ఇచ్చిన టార్గెట్ ప్రకారము ఒక వాలంటరీ టీచర్ పదిమందికి చదువు చెప్పాలని మండలంలోని చదువురాని నిరక్షరాశులకు చదవడం రాయడం చిన్నచిన్న లెక్కలు చేయడము వంటివి నేర్పించాలని అదేవిధంగా, ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ అక్షరాస్యత గురించి చెప్పడం జరిగినది. పరిసరాలు పరిశుభ్రత మరియు వివిధ ప్రభుత్వ పథకాలు గురించి వివరించి చెప్పారు. ఏపీవో బి ప్రతాప్ మాట్లాడుతూ వాలంటరీ టీచర్స్ ను ఉద్దేశించి మీకు కేటాయించిన పదిమందికి మీరు చదువు చెప్పాలని చదువు యొక్క ఆవశ్యకతను గురించి వివరించి చెప్పారు. మండలం నందు. యు ఎల్ ఎల్ ఏ ఎస్ అక్షరాంధ్ర కార్యక్రమం ఒక యజ్ఞంలో జరగాలని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పడం జరిగినది సూపర్వైజర్ కే రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు వాటి గురించి వివరించి చెప్పారు.ప్రతిరోజు సాయంత్రం ఒక గంట పాటు చదువు చెప్పాలని చెప్పారు చదువు నేర్చుకున్న నిరక్షరాశుల మహిళలకు మార్చిలో ఎన్ఐఓఎస్ పరీక్ష ఉంటుంది ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండల ఏపీఎం అనురాధ మాట్లాడుతూ గ్రామాలలో నిరక్షరాశులయిన స్త్రీలకు చదువు నేర్పించాలని ఏ ఇంటిలో మహిళ చదువుకున్నదో ఆ ఇల్లు సిరి సంపదలతో మరియు నాగరికతతో ఉంటుందని చెప్పారు అదే విధంగా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని చెప్పడం జరిగినది ప్రతి పిల్లవాడు పాఠశాలలో ఉండాలని తెలియజేయడం జరిగింది అనంతరము వాలంటరీ టీచర్స్ కు బోధన సామాగ్రిని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# నేషనల్ హైవే 340సి రోడ్డు లో ఎంపీపీ స్కూల్ పోయింది

**పట్టించుకోని అధికారులు**



పాములపాడు సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తీరని కష్టం వాటిల్లింది. 22 నెలలుగా విద్యార్థులు సమస్యలతో పోరాడుతున్నారు. నేషనల్ హైవే 340 సి రహదారికి ఇరువైపులా విస్తీర్ణంలో పాఠశాలను కూల్చి చేశారు. వర్షం కురిసే గది లోపల చుట్టూ ఉన్న గోడలకు ఇమ్ము పట్టుకొని చినుకు చినుకు విద్యార్థుల బ్యాగులపై పడుతున్నాయి. నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల వల్ల 53 మంది విద్యార్థులకు ఇరుకు గదిలో విద్యా బోధన శాపంగా మారింది. భోజనానికి ఆరుబయటే, పారదాల వెనుక చీకటిలో విద్యార్థులు భోజనాలు చేస్తున్నారు. గత రెండు నెలలుగా అప్పుడప్పుడు కురుస్తున్న వర్షానికి కిటికీలోనుంచి వర్షం ఒలిపి కొడుతూ విద్యార్థులపై పడుతున్నది. 1వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు 53 మంది విద్యార్థులు ఒకే గదిలో విద్య బోధనలు నేర్చుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏ అధికారి కూడా వచ్చి పాఠశాలను తనిఖీ చేయనట్టుగా కనిపిస్తున్నది. కొన్నిచోట్ల పాఠశాలలు కూలి కొంతమంది విద్యార్థులు మరణించిన సంగతి కూడా తెలిసింది. ఇలాంటివన్నీ సంఘటనలు చూస్తూనే విద్యాధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. 22 నెలలు గడిచిన అధికారుల్లో పాఠశాలపై దృష్టి పెట్టడం లేదు, గ్రీవెన్స్ లో వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య విద్యాధికారులను హెచ్చరించిన సంఘటనలు కూడా ఉన్నాయని, త్వరగా పాఠశాల నిర్మాణం పూర్తి చేయాలని హెచ్చరించిన విద్యాధికారులు పాఠశాలపై చొరవ చూపడం లేదు. ఎన్నో గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు ఉన్నారు. కాని పరిస్థితి మార్చడానికి చర్యలు చేపట్టారు. విద్యార్థులు కష్టాలు పడుతున్న, స్థితిగతులు తెలుసుకొని ఇప్పటికైనా సంబందిత విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల పరిస్థితి చూస్తే, ఎప్పుడు ఎం జరుగుతుందో తెలియని పరిస్తితి ఉన్నది. విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని విద్యను అభ్యసించడం జరుగుతున్నది. కావున గ్రామ పెద్దలు, అధికారులు త్వరగా ఈ పాఠశాలకు స్థలాన్ని కొని, పాఠశాలను నిర్మించాలని విద్యార్థులు కోరుచున్నారు. అదేవిధంగా అధికారులు,ఎంఎల్ఏ, ఎంపి లు స్పందించి తగు చర్యలు చేపట్టి విద్యారుల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# తుగ్గలి లో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం

**రోగులకు బెడ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు**



తుగ్గలి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: మండల కేంద్రమైన తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారము ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి నాయకులు కేక్ ను కట్ చేయడం జరిగింది.అదే విధంగా అక్కడున్న రోగులకు బెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తుగ్గలి వైద్య అధికారి రోజార మణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాంపల్లి రంగయ్య తుగ్గలి మండల కమిటీ అధ్యక్షులు లక్ష్మన్న, నాయకులు కృష్ణయ్య,శ్రీనివాసులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

**మాజీ జడ్పీ చైర్మన్ బత్తినవెంకటరాముడు**



కర్నూలు సెప్టెంబర్ 17యువతరం న్యూస్: కురువల ఆరాధ్య ఆధ్యాత్మిక గురువు శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణకు ప్రతి ఒక్కరూ తేరాలి రావాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు అన్నారు.ఆంధ్ర రాష్ట్ర కురువ సంక్షేమ సంఘము వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక బీసీ భవనం లొ జిల్లా బీసీ సంఘము అధ్యక్షులు అయిన బి. మురళి మనోహర్ గారి,జిల్లా కురువ సంక్షేమ సంఘము మరియు జాతీయ సంగోలి రాయన్న సంఘము సయుక్తంగా బుధవారం జరిపిన సమావేశంలో అక్టోబర్ 5 న తిరుపతి పట్టణంలో కురువల ఆరాధ్య ఆధ్యాత్మిక గురువు శ్రీ భక్త కనకదాసు విగ్రహా ఆవిష్కరణ,రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి కురువ సవితమ్మ అధ్యర్యంలో జరగబొవు కార్యక్రమాన్ని స్థానిక ఒక రాజకీయ తాబేదారు అయిన జబ్బల శ్రీనివాసులు మరియు ఇతని దుష్ట చతుష్ఠమైన నలుగురు అనుచరులతో స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నందు శ్రీమతి సవితమ్మ తో జరగబోయే కార్యక్రమం ను బహిస్కరించమని కోరడనమైనది.దీనిపై సమావేశంలో చర్చించి కురువ సంఘ నాయకులు అందరు ఏకగ్రీవంగా ఖ%శీ%డిస్తు తీర్మానం చేయడమైనది. అస్సలు జబ్బల శ్రీనివాస్ కు రాష్ట్ర కురువ సంఘానికి ఎలాంటి సంబంధంలేదు.గుర్తింపు పొందిన ఏ జిల్లా సంఘము నుండి కూడా ఆయనకు సభ్యత్వం లేదు. కేవలము తన కుటుంబ అధ్యరం లొ జరుగు అక్రమ మైనింగ్ సంపాదనతో తన అక్రమ వ్యాపారనీకి ఏ రకమైన అడ్డురాకుండా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లోని నాయకుల దగ్గర నేను మీ పార్టీ అని చెప్పుకొని రాజకీయ పబ్బం గడుపుకొనే ఒక రాజకీయ బ్రోకర్ అయినా జబ్బల శ్రీనివాస్ లు పిలుపు నిచ్చి కార్యక్రమం ను భహిస్కరించమని చెప్పడం విడ్డురం,దీనిని రాష్ట్రలోని కురువ సంఘము మరియు రాష్ట్రలోని కురువలు అందరూ త్రీవంగా ఖ%శీ%డిస్తు నిరసిస్తు సదరూ జబ్బల శ్రీనివాస్ ను కురువ సమాజం నుండి వేలి వేయాలని ఈయనకు రాష్ట్ర%శీ%లోని కురువలు ఎవ్వరు సహాయ సహకారాలు చేయకూడదని పిలిపునిస్తూ ఏక గ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది మరియు 05-10-2025 న తిరుపతి లో జరగబోయే కార్యక్రమనీకి రాష్ట్ర%శీ%లోని కురువలందరూ హాజరు అయి మన ఆడ పడుచు అయినా శ్రీమతి సవితమ్మ నాయకత్వం ని బలపరుస్తూ సంఘీభావం తెలియజే యాలనీ కులస్తులను కోరుతూ జిల్లా కురువ సంఘము లు పిలుపునిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో గౌరవ మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు,సంక్షేమ సంఘము మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షు మురళి మోహన్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాస్ రావు,బండారి శ్రీనివాసులు,జాతీయ సంగోలి రాయన్న సంఘము బత్తిన కిరణ్ కుమార్,రంగస్వామి, మురళి మనోహర్,నల్లన్న, యుగంధర్,లాలు, పురుషోత్తం, చంద్ర శేఖర్ మరియు ఇతర సంఘము వారు పాల్గొన్నారు.

# క్రీడలలో రాణిస్తున్న విద్యార్థినిలు



వెల్దుర్తి సెప్టెంబర్ 17 యువతరం న్యూస్: వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఒకపక్క చదువులో ముందు అడుగు, క్రమశిక్షణలో ముందడుగు, స్పోర్ట్స్ కోటాలో ముందడుగు, దినదినాభివృద్ధిలో ముందడుగు ఇలా చెప్పుకుంటూ పోతే ఓ ప్రత్యేకత అది ప్రియం శ్రీ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. నంద్యాల జిల్లాలో జరిగిన స్పోర్ట్స్ స్పోర్ట్స్ కోటాలో జూడో గేమ్స్ లో స్టేట్ అండర్ 17లో తొమ్మిదో తరగతి బాలిక యామిని అండర్ 14 లో శ్రావణి సెలెక్ట్ అయ్యారు. అలాగే డిస్టిక్ లో 9వ తరగతి బాలికలు హర్షిత ఉషశ్రీ లిప్సిక రమ్య హేమ శివానందిని సౌమ్య వర్షిని డిస్టిక్ లో జిడో గేమ్ లో ఫస్ట్ సెకండ్ థర్డ్ వెల్దుర్తిపీఎం శ్రీ బాలికల పాఠశాలలో ముందంజ రాబోయే కాలంలో నేషనల్ కూడా సెలెక్ట్ అవుతారని చెప్పేసి హెచ్ఎం చంద్రావతి చైర్మన్ దాది పోగు రాజేష్ పి ఈ టి కృష్ణ హరీ స సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు



# జెనీలియా కొత్త అవతారం.. ఫ్యాన్స్ యాక్సెప్ట్ చేస్తారా?



బొమ్మరిల్లు, రెడీ,ఢీ, శశిరేఖ పరిణయం వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చాలా దగ్గరైనా జెనీలియా గత కొద్ది సంవత్సరాల నుండి టాలీవుడ్ కి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా పెళ్లయ్యాక జెనీలియా టాలీవుడ్ ఇండస్ట్రీని వదిలేసింది. అప్పుడప్పుడు బాలీవుడ్లో భర్తతో కలిసి మెరిసినప్పటికీ టాలీవుడ్ లో మాత్రం కనిపించట్లేదు. కానీ రీసెంట్గా కిరీటి,శ్రీలీల కాంబోలో వచ్చిన 'జూనియర్' సినిమాతో మళ్ళీ టాలీవుడ్లోకి వచ్చింది. ఈ సినిమా కన్నడ, తెలుగు భాషల్లో విడుదలైంది. అయితే జూనియర్ సినిమా తర్వాత జెనీలియా ఇమ్రాన్ హష్మీతో కలిసి 'గన్ మాస్టర్ G9' అనే సినిమాతో మన ముందుకు రాబోతోంది.. ఆదిత్య దత్ దర్శకత్వంలో సోహం రాక్ స్టార్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై దీపక్ ముకుత్, హునార్ ముకుత్ లు నిర్మిస్తున్న ఈ మూవీ 2026లో విడుదల కాబోతోంది.అయితే ఈ సినిమాలో జెనీలియా పవర్ఫుల్ యాక్షన్ పాత్రలో నటించబోతుందట.. ఒక మామూలు గృహిణి కుటుంబానికి హాని కలిగినప్పుడు పరాశక్తిగా ఎలా మారుతుంది అనేది ఈ సినిమాలో చూపించబోతున్నారట. అయితే ఈ సినిమా స్టోరీ వినగానే జెనీలియా భర్త రితేష్ దేశ్ ముఖ్ ఒప్పుకోమని చెప్పారట. ఇలాంటి ఒక పవర్ఫుల్ పాత్రలో నటించడం నిజంగా పెద్ద టాస్కే అని.. ఇందులో నువ్వు కచ్చితంగా నటించాలని జెనీలియాని ఎంకరేజ్ చేశారట.అలా భర్త ప్రోత్సాహంతో సినిమాకి ఒప్పుకున్నట్టు నిర్మాత చెప్పుకొచ్చారు. ఈ సినిమా జెనీలియాని కొత్తగా పరిచయం చేయబోతుందని భావిస్తున్నారు. అయితే సినిమాల్లో హీరోయిన్లను ఎంత తక్కువ చేసి చూపిస్తారో తెలుసు. కేవలం హీరోలను మాత్రమే ఎక్కువ హైలైట్ చేస్తారు.అలాంటిది ఇప్పుడు జెనీలియా ఓ పవర్ఫుల్ యాక్షన్ స్టోరీలో నటించబోతుండంతో అభిమానులు ఈ సినిమాపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు..అయితే ఇప్పటివరకు పక్కింటి అమ్మాయిలా ఎన్నో సినిమాల్లో తన నటనతో ఆకట్టుకున్న జెనీలియా.. ఇలాంటి ఒక యాక్షన్ సినిమాలో నటించడం నిజంగా సాహసోపేతమైన ప్రయోగమే అని చెప్పాలి. మరి జెనీలియా ఎంచుకున్న ఈ సినిమా ఆమె కెరీర్ కి సక్సెస్ ఇస్తుందా..? సెకండ్ ఇన్నింగ్స్ లో ఈ సినిమా జెనీలియా దశ మార్చబోతోందా.. ? ఈ పాత్ర జెనీలియా కెరీర్ కి ఏ విధంగా దోహదపడుతుంది? అనేది ముందు ముందు చూడాలి.గన్ మాస్టర్ G9 సినిమా విశేషాలకు వస్తే.. ఈ సినిమాతో ఇమ్రాన్ హష్మీ మళ్లీ తన హిట్ సినిమా డైరెక్టర్ ఆదిత్య దత్ తో కలిసి వర్క్ చేయబోతున్నారు. ఎందుకంటే ఇప్పటికే వీరి కాంబోలో ' ఆషిక్ బనాయా ఆప్నే' అనే కల్ట్ మ్యూజిక్ మూవీ వచ్చింది. ఈ సినిమా అప్పట్లో మంచి హిట్ అయింది. అలా మళ్ళీ వీరి కాంబోలో గన్ మాస్టర్ G9 రాబోతోంది. ఇక ఈ సినిమా షూటింగ్ విషయానికి వస్తే..గన్ మాస్టర్ G9 మూవీ దీపావళి తర్వాత ఉత్తరాఖండ్ లో షూటింగ్ స్టార్ట్ అవుతుందని ఈ సినిమా 2026 మొదట్లో రిలీజ్ చేయాలని మూవీ మేకర్స్ నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.

# గ్రే హెయిర్‌తో షాకిచ్చిన కింగ్ కొత్త లుక్



బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ ఇటీవల -కింగ్- చిత్రీకరణలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో అతడు ఏజ్డ్ మాఫియా డాన్ గా నటిస్తున్నాడు. అతడి కుమార్తె సుహానా ఖాన్ ఓ కీలక పాత్రను పోషిస్తోంది. ఈ చిత్రానికి పఠాన్ ఫేం సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఖాన్ కెరీర్ లో అత్యంత ఎగ్జయిటింగ్ ప్రాజెక్ట్ ఇది. ఎందుకంటే అతడు మొదటిసారి గారాల కుమార్తె సుహానా ఖాన్ తో కలిసి నటిస్తున్నాడు. అందుకే ఈ సినిమాకి సంబంధించిన ఎలాంటి అప్ డేట్ వచ్చినా అభిమానులు చాలా ఎగ్జయిట్ అవుతున్నారు. కింగ్ సెట్స్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు భుజం గాయం కారణంగా షారుఖ్ ఖాన్ షూటింగ్‌ను కొద్దిరోజులు నిలిపివేశారు. కానీ ఖాన్ ఇటీవల చిత్రీకరణను తిరిగి ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే సెట్స్ నుంచి ఒక ఫోటో ఒకటి లీకవ్వడం కలకలం రేపింది. కింగ్ అధికారిక లుక్ రిలీజ్ కాకుండా ఇదెలా లీకైంది? ఒకవేళ చిత్రయూనిట్ కావాలనే లీక్ చేసిందా? అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. గ్రే హెయిర్ తో ఖాన్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో కనిపించాడు. అతడు బ్లాక్ షేడ్స్ (కళ్లద్దాలు) ధరించి సహజమైన స్వాగ్ తో ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించాడు. వైట్ ఫాక్స్ బావుంది.. స్టైలింగ్ పరంగా ఈ స్పేస్ ఎగ్జయిట్‌మెంట్ ఉండాలని ఎప్పుడూ కోరుకుంటాడు. ఇది గ్రే షేడ్ యాక్షన్ డ్రామా. పెద్ద ప్లస్ పాయింట్ షార్ట్ హెయిర్ కన్ఫర్మ్.- అని ఒక నెటిజన్ రాసాడు. ఈ లుక్ చూడగానే కొలేటరల్ నుండి టామ్ క్రూజ్‌ని గుర్తు చేస్తుంది.. చాలా బాగుంది! అని మరొక నెటిజన్ ప్రశంసించాడు. షారూఖ్ లుక్‌ను ది లాస్ట్ ఆఫ్ అస్ నుండి జోయెల్ మిల్లర్‌తో పోల్చారు. అని మరొకరు వ్యాఖ్యానించారు. దాదాపు రెండు సంవత్సరాల విరామం తర్వాత షారుఖ్ ఖాన్ తిరిగి నటనలోకి వచ్చాడు. అతడు ఈసారి ఆసక్తికర కథాంశాన్ని ఎంచుకున్నాడు. అండర్ వరల్డ్ నుంచి ప్రమాదాలను ఎదుర్కొనే హంతకుడి పాత్రను పోషిస్తున్నాడు. గ్రే వరల్డ్ లో మనుగడ కళను నేర్చుకునే అమ్మాయిగా, ఖాన్ నుంచి శిక్షణ పొందే పాత్రను సుహానా ఖాన్ పోషించనుంది. ఈ చిత్రంలో దీపికా పదుకొనే, అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్, జైదీప్ అహ్లావత్, రాణి ముఖర్జీ, అర్షద్ వార్సీ, అభయ్ వర్మ, రాఘవ్ జుయల్ తదితరులు నటిస్తున్నారు.

# కళావతి మరో లేడీ ఓరియేటెడ్ చిత్రం!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. తెలుగు, హిందీ సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతోంది. వచ్చిన ఏ అవకాశం కాదనకుండా కమిట్ అవుతుంది. ఓవైపు కమర్శియల్ సినిమాలు చేస్తూనే మరోవైపు లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లోనూ అదే దూకుడు చూపిస్తోంది. ప్రస్తుతం తమిళ్ లో 'రివాల్వర్ రీటా'లో నటిస్తోంది. ఇందులో అమ్మడు పవర్ ఫుల్ పాత్రలో కనిపించనుంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో ఉమెన్ సెంట్రిక్ చిత్రానికి కమిట్ అయింది. కోలీవుడ్ లో తెరకెక్కనున్న ఓ కోర్టు రూమ్ డ్రామాలో ప్రధాన పాత్రకు కీర్తి ఎంపికైంది.ఇస్కిన్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. డ్రమ్ స్టిక్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. తీర్పు వెలువరించలేం గానీ, మలుపులు మాత్రం కచ్చితంగా ఉంటాయంటూ సదరు సంస్థ ప్రకటించింది. ఇందులో కీర్తి మహిళా న్యాయవాది పాత్ర పోషిస్తుంది. మహిళా నటీమణుతో కోర్ట్ రూమ్ డ్రామా ఈ మధ్య కాలంలో తెరకెక్కలేదు. నవతరం భామలంతా కమర్శియల్ చిత్రాల వైపు చూసించిన ఆసక్తి ఈ తరహా కథల వైపు చూపించడం లేదు.స్టార్ హీరోయిన్లు ఇలాంటి పవర్ ఫుల్ పాత్రలు పోషిస్తే బాగుంటుందని ప్రేక్షకులు కోరుతున్నా? ఆ ఛాన్స్ మాత్రం దర్శక, నిర్మాతలు కూడా తీసుకోవడం లేదు. దీంతో పేరున్న నాయికలు కొన్ని బలమైన పాత్ర లకు దూరమవ్వాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఓ తమిళ్ డైరెక్టర్ ఈ తరహా కథాంశంతో రావడం విశేషం. 'మహానటి' సినిమాతో కీర్తి సురేష్ కు ప్రత్యేకమైన ఇమేజ్ ఏర్పడింది. కానీ ఆ తర్వాత చేసిన ఉమెన్ సెంట్రింక్ చిత్రాలేవి ఆశించిన ఫలితాలు సాధించలేదు. 'పెన్గున్', 'మిస్ ఇండియా', 'గుడ్ లక్ సఖీ', 'రఘుతాత' లాంటి చిత్రాలేవి కీర్తి కెరీర్ కి పెద్దగా కలిసి రాలేదు.అయినా కీర్తికి ఆ తరహా అవకాశాలు మాత్రం ఎక్కడా తగ్గలేదు. కథలు నచ్చితే కమిట్ మెంట్ గా పని చేస్తోంది. 'రివాల్వర్ రీటా' కూడా అలా కుదిరిన ప్రాజెక్ట్. ఈ చిత్రం పై మంచి అంచనాలే ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇదే ఏడాది అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ చేయనున్నారు. ఆ చిత్రం రిలీజ్ కంటే ముందే మరో ఉమెన్ సెంట్రిక్ చిత్రానికి సైన్ చేయడం విశేషం.

# ఈ వీకెండ్ బాక్సాఫీస్.. సర్ప్రైజ్ విన్నర్




శుక్రవారం సిటీల్లో 'లిటిల్ హార్ట్స్' నైట్ షోలు అన్నీ జనాలతో కళకళలాడాయి. ఈ సినిమా మేకింగ్ చూస్తే.. కోటి రూపాయలైనా ఖర్చయి ఉంటుందా అన్న సందేహాలు కలిగాయి. ఓ పక్క అనుష్క-క్రిష్ జాగర్లమూడిల క్రేజీ కాంబినేషన్లో తెరకెక్కిన 'ఘాటి'.. ఇంకోవైపు మురుగదాస్ లాంటి గ్రేట్ డైరెక్టర్, సినిమా సినిమాకూ ఇమేజ్ పెంచుకుంటున్న శివకార్తికేయన్ కలిసి చేసిన 'మదరాసి'.. ఇలాంటి పెద్ద సినిమాల ముందు 'లిటిల్ హార్ట్స్' లాంటి చిన్న చిత్రం ఏం నిలబడుతుందో అని సందేహించారు అందరూ. 'లిటిల్ హార్ట్స్' ట్రైలర్ బాగున్నా సరే.. అది వెబ్ ఫిలింలా కనిపించింది తప్ప.. థియేటర్ వ్యూకు సరిపోయే ఫీచర్ ఫిలింలా అనిపించలేదు. రిలీజ్ ముంగిట దీనిపై పెద్దగా అంచనాలు లేవు. కానీ రిలీజ్ తర్వాత మొత్తం కథ మారిపోయింది. 'లిటిల్ హార్ట్స్'కు రిలీజ్ రోజు కంటే ముందే పెయిడ్ ప్రిమియర్స్ వేశారు. వాటికి మంచి స్పందన వచ్చింది. అక్కడ్నుంచే సినిమాకు పాజిటివ్ టాక్ మొదలైంది. ఇక శుక్రవారం 'ఘాటి', 'మదరాసి' చిత్రాలకు మిక్స్డ్ టాక్ రాగా.. 'లిటిల్ హార్ట్స్' పాజిటివ్ టాక్ మరింత స్ప్రెడ్ అయింది. సాయంత్రానికి ఈ సినిమా థియేటర్లు నిండిపోయాయి. శుక్రవారం సిటీల్లో 'లిటిల్ హార్ట్స్' నైట్ షోలు అన్నీ జనాలతో కళకళలాడాయి. ఈ సినిమా మేకింగ్ చూస్తే.. కోటి రూపాయలైనా ఖర్చయి ఉంటుందా అన్న సందేహాలు కలిగాయి. అంత సింపుల్‌గా సినిమా తీసేశారు. నటీనటులందరూ కొత్తవాళ్లు. ఒక కాలనీలో మూణ్నాలుగు లొకేషన్లలో సినిమా లాగించేసినట్లు అనిపించింది. కానీ నాన్ స్టాప్ కామెడీతో సినిమా అలరించడం.. ముఖ్యంగా యూత్‌కు కిక్కెక్కించే సీన్లు ఉండడంతో ఆ విషయాలేవీ జనం పట్టించుకోవడం లేదు. సినిమాకు మంచి స్పందన వస్తోంది.

# స్టార్ కపుల్‌కి లుకౌట్ నోటీస్.. నో ఫారిన్ ట్రిప్!



గడిచిన కొన్నేళ్లుగా బాలీవుడ్ ప్రముఖ జంట శిల్పాశెట్టి- రాజ్ కుంద్రా నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. గడిచిన కొన్నేళు గా బాలీవుడ్ ప్రముఖ జంట శిల్పాశెట్టి- రాజ్ కుంద్రా నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇంతకుముందు నీలి చిత్రాల యాప్ ల కేసులో రాజ్ కుంద్రా అరెస్టయి, తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. ఆ తర్వాత శిల్పాశెట్టి-కుంద్రా దంపతులు 60 కోట్ల మేర ఒక ప్రముఖ వ్యాపారిని మోసం చేసారని కూడా ఫిర్యాదులు అందాయి. గతం ఇప్పటికీ కుంద్రా దంపతులను విడిచిపెట్టడం లేదు. ఇప్పుడు చీటింగ్ కేసు మరింత ఉచ్చు బిగుస్తోంది. తాజాగా అందిన సమాచారం మేరకు... రూ.60 కోట్ల చీటింగ్ కేసులో శిల్పా శెట్టి -రాజ్ కుంద్రాపై లుకౌట్ నోటీసు జారీ అయ్యాయని ఇండియా టుడే తన కథనంలో పేర్కొంది. ఈ కేసు 2015 నాటిది. ప్రముఖ బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ తో కలిసి ప్రారంభించిన బెస్ట్ డీల్ టీవీ చానెల్ అభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టాల్సిందిగా తనను ప్రేరేపించారని, దానికోసం 60.48 కోట్లు పెట్టుబడి పెట్టానని దీపక్ కొఠారి అనే వ్యాపారి ఆరోపించారు. తన నుంచి నిధులను దండుకుని తర్వాత తిరిగి ఇవ్వలేదని సదరు వ్యాపారవేత్త లబోదిబోమన్నాడు. 2015 నుంచి ఈ కేసు కోర్టులో నడుస్తోంది. 2016లో శిల్పాశెట్టి డైరెక్టర్ పదవికి రాజీనామా చేసి, 2017లో దివాలాను ప్రకటించారు. ఈ కేసులో ఇప్పటివరకూ దీపక్ కొఠారికి తిరిగి డబ్బు చెల్లించలేదు. బెస్ట్ డీల్ టీవీ కేసు రన్ అవుతుండగానే, 2025 ఆరంభం మరొక పెట్టుబడిదారుడిని బంగారం పథకంలో పెట్టుబడి పేరుతో మోసం చేసినట్టు కూడా కథనాలొచ్చాయి. ఇలాంటి ఆర్థిక నేరాల కారణంగా శిల్పాశెట్టి- రాజ్ కుంద్రా దంపతులకు లుకౌట్ నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది. ఈ జంట ఇకపై దేశం విడిచి వెళ్లాలంటే కండీషన్స్ అప్లయ్ కానున్నాయి.

# నో కాంప్రమైజ్ అంటున్న బుచ్చిబాబు



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఆల్రెడీ సినిమాకు సంబంధించిన షూటింగ్ 50% పూర్తైందని రీసెంట్ గా మేకర్స్ అప్డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు ఎడిటింగ్ పనుల్ని కూడా పూర్తి చేస్తోంది పెద్ది టీమ్. హైదరాబాద్ షెడ్యూల్ లో పెద్ది రీసెంట్ గా మైసూర్ లో వందల మంది జూనియర్ ఆర్టిస్టులతో టైటిల్ సాంగ్ ను షూట్ చేసిన పెద్ది టీమ్, ప్రస్తుతం హైదరాబాద్ షెడ్యూల్ లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమా కోసం బుచ్చిబాబు ఏ విషయంలోనూ కాంప్రమైజ్ కావడం లేదని, ఏదైనా షాట్స్ తాను అనుకున్న స్థాయిలో రాకపోతే వాటిని మళ్లీ మళ్లీ రీషూట్స్ చేస్తున్నారని, ఈ విషయంలో రామ్ చరణ్ కూడా డైరెక్టర్ కు సహకరిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతకు మించి ప్లాన్ చేస్తున్న బుచ్చిబాబు కాగా రీసెంట్ గా పెద్ది మూవీకి సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేస్తున్న రత్నవేలు పెద్ది సినిమా అందరూ అనుకునేలా కాదని, బుచ్చిబాబు దీన్ని అంతకుమించి తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ఈ సినిమాతో రామ్ చరణ్ తనలోని మరో యాంగిల్ ను ఆడియన్స్ కు చూపించనున్నారని చెప్పిన రత్నవేలు పెద్ది సినిమా చాలా బాగా రూపు దిద్దుకుంటుందని, ఈ సినిమాలో చరణ్ మంచి యాక్టింగ్ ను కనబరుస్తున్నారని చెప్పారు. రంగస్థలం లానే స్పెషల్ ఈ సినిమాలో చరణ్ యాక్టింగ్, స్టైల్, డిక్షన్ తన గత సినిమాలకు పూర్తి భిన్నంగా ఉంటాయని, ఈ మూవీ కోసం చరణ్ చాలా కొత్తగా మారిపోయారని, వాళ్లతో పాటూ తాను కూడా ఈ సినిమాను చాలా డిఫరెంట్ గా షూట్ చేస్తున్నానని, స్క్రిప్ట్ చాలా స్ట్రాంగ్ గా ఉండటంతో పాటూ పెద్ది కథ తననెంతో ఎగ్జైట్ చేయడమే దానికి కారణమని, కథ ఇంట్రెస్టింగ్ గా ఉన్నప్పుడు తాను కచ్ఛితంగా కొత్తగా ట్రై చేస్తానని, ఈ సినిమా కూడా రంగస్థలం లానే స్పెషల్ అని రత్నవేలు పెద్దిపై ఉన్న అంచనాల్ని ఇంకాస్త పెంచారు. పెద్ది గురించి అందరూ చెప్తున్న దాన్ని చూస్తుంటే ఈ సినిమాను బుచ్చి నెక్ట్స్ లెవెల్ లో తెరకెక్కిస్తున్నారని, వాళ్లు చెప్పింది చెప్పినట్టు జరిగితే మాత్రం పెద్ది రంగస్థలాన్ని మించే సినిమా అవడం ఖాయమని తెలుస్తోంది. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలకపాత్రల్లో నటిస్తుండగా వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది ప్రేక్షకుల ముందుకు రానుంది

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.